K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION.,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 184, పేజీలు - 08
ఆదివారం, అక్టోబర్ 01, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కాంగ్రెస్‌లో బీసీ నినాదం

### - ఎన్నికల వేళ మరో గ్రూపు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో బీసీ నినాదం బలంగా వినిపిస్తోంది. బీసీ ప్రతినిధులుగా చెప్పుకునే వి.హనుమంతరావు, మధుయాష్కీ, పొన్నాల లక్ష్మయ్య లాంటి సీనియర్లు ఈ నినాదాన్ని బలంగా వినిపిస్తున్నారు. ఇప్పటికే పార్టీలో రేవంత్ వర్గం, రేవంత్ వ్యతిరేక వర్గం అని రెండు గ్రూపులు ఉన్నాయి. తాజాగా బీసీలు ఈ రెండు గ్రూపులకు పోటీగా బీసీ టీంగా ఏర్పడ్డారు.

**టికెట్ల కోసం పట్టు**

అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు 50 సీట్లు ఇవ్వాలని బీసీలు పట్టుపడుతున్నారు. ఈమేరకు టీపీసీసీ చీఫ్‌తోపాటు, కాంగ్రెస్ అధిష్టానంపైగా ఒత్తిడి తెచ్చేప్రయత్నం చేశారు. ఈమేరకు మీడియా ఎదుట తమ వాదాన్ని గట్టిగా వినిపిస్తున్నారు. కానీ, బీసీ నేతల వాదాన్ని అధిష్టానం పెద్దగా పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఇటీవలే కర్ణాటక వెళ్లి ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే.శివకుమార్‌ను కలిసి వచ్చారు. బీసీలకు సముచిత ప్రాధాన్యం దక్కేలా చూడాలని విన్నవించారు.

**ఖర్చు తక్కువనే పట్టు**

తెలంగాణ ఎన్నికలు అంటేనే భారీ ఖర్చుతో కూడుకున్నవి అన్నట్లుగా పరిస్థితి తయారైంది. అధికార పార్టీ చేస్తున్న భారీ ఖర్చు ముందు విపక్షాలు తేలిపోతున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా ఆర్థికంగా సమాయత్తమవుతున్నారు. అయితే లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో అయ్యే ఖర్చు తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చాలా మంది అసెంబ్లీ బరిలో నిలిచేందుకే ఆసక్తి చూపుతున్నారు. రూ.50 కోట్లు ఖర్చు చేస్తే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవొచ్చనే ఆలోచనలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని లెక్కలు వేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే మధుయాష్కీ ఈసారి ఎల్‌బీ నగర్ టికెట్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. పొన్నాల లక్ష్మయ్య, హనుమంతరావులాంటి నేతలు కూడా అసెంబ్లీ ఎన్నికలే బెటర్ అనుకుంటున్నారు.బీసీ నేతలు వచ్చే ఎన్నికల్లో గెలవక పోయినా పదవులు దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల తర్వాత ఎమ్మెల్సీ, రాజ్యసభ టికెట్లతోపాటు, పార్టీలో కీలక 6లో ▶

## వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయండి

### - నెల రోజులు టైమ్ ఇచ్చిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో అత్యంత వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోంది. దేశంలో అత్యంత వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి, వాటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా కేంద్రం తీసుకొచ్చిన ఆకాంక్ష జిల్లాల కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. సంకల్ప్ సప్తాహ్ పేరిట ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి మోడీ ప్రారంభించారు. ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నతాధికారులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కీలక సూచనలు చేశారు. తాము విధులు నిర్వర్తిస్తున్న ప్రాంతాల్లోనే, అత్యంత వెనుకబడిన 100 ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయాలని కోరారు. ఔత్సాహికులైన అధికారులను గుర్తించి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి బాధ్యతలను అప్పగించాలనిన ఉన్నతాధికారులకు సూచించారు. గతంలో వెనకబడిన జిల్లాల్లో పోస్టింగ్ అంటే, దాన్ని పనిష్మెంట్‌గా 6లో ▶

## బీజేపీ వ్యూహాత్మక తప్పిదం

### - తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలకు కమిటీ ఏర్పాటు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ అంతరంగం అంతుచిక్కడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో బిజెపి వైఖరి సొంత పార్టీ శ్రేణులను విస్మయ పరుస్తోంది.తెలంగాణలో దూకుడుగా ఉన్న బండి సంజయ్ నాయకత్వాన్ని మార్చారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈటెల రాజేందర్ కు సైతం కీలక పదవి ఇచ్చారు. గతం కంటే బిజెపి పరిస్థితి మెరుగుపడిందా.? అంటే అది కనిపించడం లేదు. ఎన్నికల సమీపించే కొద్దీ పార్టీ పరిస్థితి తీసికట్టుగా మారుతోంది. ఇక ఏపీలోనూ అదే పరిస్థితి. అదే కన్ఫ్యూజన్. రెండు చోట్ల అధికార పార్టీతో లోపయికారీ ఒప్పందం చేసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలంగాణలో బండి సంజయ్ మార్పు తర్వాత అద్భుతాలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. అధికార బీఆర్ఎస్, విపక్ష కాంగ్రెస్ నుంచి బడా నేతలు క్యూ కడతారని ప్రచారం చేసుకున్నారు. కానీ మూడు నెలలు అవుతున్నా ఒక్కడంటే ఒక్క పెద్ద నేత సైతం చేరలేదు. గ్రౌండ్ లెవెల్ లో ఇతర పార్టీలో అవకాశం దక్కని వారు మాత్రమే బీజేపీలోకి వస్తున్నారు. అన్నింటికీ మించి బీజేపీ నుంచి కీలక నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కనీసం 6లో ▶

## బీఆర్ఎస్ అభ్యర్థుల రెండో జాబితా రెడీ.?

### - త్వరలో వెల్లడి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు అధికార, ప్రతిపక్ష పార్టీలు రెడీ అవుతున్నాయి. వచ్చే ఎన్నికలలో ఎలాగైనా విజయం సాధించాలని బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీని గద్దె దించి కీలక రాజకీయ శక్తిగా ఎదగాలని ప్రయత్నం చేస్తూ బిజెపి, కాంగ్రెస్ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. తెలంగాణ సీఎం కేసీఆర్ ఒక్క అడుగు ముందుకు వేసి వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించారు. అందులో కొన్ని స్థానాలలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు బదులు కొత్తవారికి అవకాశం ఇచ్చారు. మరి కొన్ని స్థానాలు పెండింగ్ పెట్టారు. ఇక తాజాగా పెండింగ్లో ఉన్న మిగతా స్థానాల అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ పార్టీ ఖరారు చేసినట్లుగా తెలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ పెండింగ్ 6లో ▶

## జగన్ ప్లాన్ సక్సెస్ అయినట్టేనా.?

### - ప్రజాసమస్యలు వదిలేసి కేసుల చుట్టే టీడీపీ చర్చలు

అమరావతి (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి, జైలుకు పంపారు. టీడీపీ కీలక నేతలు, ద్వితీయ శ్రేణి నేతలు, చంద్రబాబు అరెస్ట్ పై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారు. ఆందోళనలు, నిరసనలు, నిరాహార దీక్షలు, ప్రత్యేక కార్యక్రమాల్లో నిమగ్నపోయారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి లీడర్ల దాకా అందరూ ఇపుడు చంద్రబాబు అరెస్టు అంశంపైనే నిరసనలు చేస్తున్నారు. హొటల్ లో, క్యాంటీన్లలో, ఎలాంటి సమావేశాల్లో అయినా, ఏ ఇద్దరు ముగ్గురు కలిసినా చంద్రబాబు అరెస్టు అంశమే ప్రధాన టాపిక్ అవుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబుకు బెయిల్ వస్తుందా ? రాదా ? బెయిల్ వస్తే ఎప్పుడు వస్తుంది ? ఏ కేసులో వస్తుంది అన్న అంశాలపై ప్రధానంగా చర్చ జరుగుతోంది. వారు వీరు అన్న తేడా లేకుండా అన్నదాతల నుంచి సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల వరకు ఇదే చర్చ.

**చంద్రబాబుపై జగన్ పైచేయి**



చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ అవన్నీ పక్కకు పోయాయి. వైరల్ ఫీవర్స్, వర్షాలు, పంటనష్టాలు, కరెంట్ చార్జీల పెంపు, అధ్వాన్నంగా ఉన్న రోడ్లు, అన్నదాత సమస్యలు వంటి అంశాలను ఎవరు మాట్లాడుకోవడం లేదు. ఒక్క అరెస్ట్ తో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 6లో ▶

## ఆ రక్తంతో చరిత్ర రాస్తా

- ప్రోటోకాల్‌తో సంబంధం లేకుండా పని చేస్తా
- విమర్శలు పట్టించుకోను
- ప్రభుత్వంపై గవర్నర్ పరోక్షంగా ఫైర్లు

**తనపై ఇటీవల రాష్ట్ర మంత్రులు, బీఆర్ఎస్ నేతలు చేసిన ఆరోపణలపై తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తనదైన శైలిలో స్పందించారు. తనకు రాజకీయాలంటే ఇష్టమని అందుకే తాను వైద్య వృత్తిని వదిలేసి రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. గవర్నర్ తమిళిసై రాజకీయ నేతలా వ్యవహరిస్తున్నారంటూ బీఆర్ఎస్ మంత్రులు ఆరోపించిన నేపథ్యంలో ఆమె ఈ మేరకు స్పందించడం గమనార్హం.**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజ్ భవన్ వర్సెస్ ప్రగతి భవన్ అన్నట్లు ఉంటుంది. ఎదో ఓ అంశంపై ప్రభుత్వానికి గవర్నర్‌కు మధ్య వివాదాలు తలెత్తుతూనే ఉంటాయి. ఇటీవల ఇద్దరు నామినేటెడ్ ఎమ్మెల్సీల విషయంలోనూ అదే జరిగింది. గవర్నర్ ఎమ్మెల్సీ సిఫార్సులను తిరస్కరించగా అధికార పార్టీ నేతలు గవర్నర్‌పై విమర్శలు గుప్పించారు. తాజాగా గవర్నర్ ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై రాజ్‌భవన్‌లో గవర్నర్ కృతజ్ఞత 6లో ▶

## ఢిల్లీలో లోకేష్‌కు సీఐడీ నోటీసులు

- నోటీసులపై స్పందించిన నారా లోకేశ్
- ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో లోకేశ్ కు నోటీసులు
- ఢిల్లీ వచ్చిన సీఐడీ అధికారులు
- సీఐడీ, వైసీపీ అనుబంధ విభాగంగా మారిపోయిందన్న లోకేశ్
- లేని కేసులు ఉన్నట్టు చిత్రీకరిస్తున్నారని వ్యాఖ్యలు
- తప్పు చేయలేదు కాబట్టే దమ్ము ధైర్యంతో నిలబడ్డానని వెల్లడి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు ఏపీ సీఐడీ అధికారులు నోటీసులు ఇవ్వడం తెలిసిందే. ఢిల్లీలో ఉన్న లోకేశ్ మోత మోగిద్దాం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన 6లో ▶

## మోత మోగించిన టీడీపీ క్యాడర్

### - చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా వినూత్న నిరసన

6లో ▶



## భజన సంఘాల బరితెగింపు



- సామాన్యులతో ఖమ్మం ఎండోమెంట్ ఎట'కారం'
- కమీషన్‌లకు కక్కుర్తి పడుతున్న అసిస్టెంట్ కమిషనర్
- ప్రైవేట్ భూములపై పెత్తనం
- సమాచార హక్కు చట్టానికి సమాధి
- రౌడీ మూకతో దాడులు చేయిస్తున్న కేడీగాళ్లెవరు.?
- కళ్యాణ్ రావు కళ్లెంతో కళ్లు మూసుకున్న కంత్రీగాళ్లు

**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** ఖమ్మం నగరంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అవినీతి లీలలకు అడ్డూ అదుపూ లేకుండా పోతుంది. చట్టానికి తూట్లు పొడిచి తన పబ్బం గడుపుకోవడానికి ఏమాత్రం వెనకాడటం లేదు. కమీషన్‌లకు కక్కుర్తి పడ్డారో లేక రౌడీ మూకల బెదిరింపులకు భయపడ్డారో, అసిస్టెంట్ కమిషనర్ సులోచన వైఖరి 6లో ▶



## పెరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ సత్కరించిన సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని( ప్రశ్న న్యూస్) పెరిక కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన దుమ్మని లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుక్రవారం శాలువాతో సత్కరించారు. మంథని సహకార సంఘం కార్యాలయంలో దుమ్మని లక్ష్మణ్ కు పూల మాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పెరిక కులస్తుల అభివృద్ధి దుమ్మని లక్ష్మణ్ తోనే సాధ్యమవుతుదని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు మాచీడి రాజుగౌడ్, ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిమూర్తి ఓదెలు, గడ్డం పోచం, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ-మొండయ్య, ఉడుత మాధవి- పర్వతాల్ యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, గొబ్బూరి వంశీ, జంజర్ల లింగయ్య, నాయకులు ఊదరి లచ్చయ్య, పిఎసిఎస్ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తలు నిరవధిక సమ్మె



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) తమ న్యాయమైన కోరికలు నెరవేర్చాలంటూ శుక్రవారం ధర్పల్లి మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలకు గత ఐదు రోజుల నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ధర్పల్లి తాసిల్దార్ బి.మాలతి, ఎంపీపీ నల్లసారిక రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆశ పిట్ల స్వప్న మాట్లాడుతూ. కెసిఆర్ ప్రభుత్వం ఆశ వర్కర్లను చిన్నచూపు చూడడం సరికాదని కరోనా సమయంలో వారి ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేశారని తెలిపారు. గ్రామాలలో గర్భిణీలు, చిన్నపిల్లల కోసం ఆశ కార్యకర్తలు ప్రతినిత్యం నిరంతరం కృషి చేస్తూ పనిచేస్తున్నారని అలాంటి వారికి గుర్తింపు ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో ఆశా వర్కర్లకు నెల జీతం 18 వేల రూపాయలు ఇస్తుంది. అలాగే తెలంగాణలో ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు.పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపచేయాలి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పిట్ల స్వప్న, నిరీక్షణ, కల్యాణి, సుజాత, లావణ్య, సావిత్రి ,రమ, సత్య గంగు, లక్ష్మి, లావణ్య, మమత, సుకన్య, కృష్ణవేణి, రూపకల, జమున, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఆల్ఫోర్స్ గ్లామర్ ఫ్రెషర్స్ డే వేడుకలు




చైతన్యపురి (ప్రశ్న న్యూస్) విద్యార్థులకు కలల పట్ల అవగాహన ఉండాలని, వాటిలో పాల్గొనేలా ప్రోత్సాహం అందించాలని తద్వారా వారు ఎదుర్కొనేటువంటి ఒత్తిడి నీ అధిగమించవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గుర్రం గూడా లోని ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఆల్ఫోర్స్ గ్లామర్ 2023 పేరుతో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు వివిధ రంగాలైన కళలు, క్రీడలు లాంటి పోటీలలో పాల్గొనడానికి ఆసక్తితో ఉండాలని, వాటి పట్ల దృష్టి సారించాలని తెలిపారు. సాంప్రదాయాల గురించి తెలుసుకోవాలని, వాటిని అన్ని రకాలుగా అవలంబించి అత్యుత్తమంగా ఉండాలని కోరారు. విద్యతోపాటు విశేషంగా సమాజంపై చక్కటి అవగాహన ఏర్పరుచుకోవాలని సూచించారు. అనంతరం భారతదేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటి ఎన్ఐటి మెడికల్ కళాశాలలో సీట్లు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డు లబ్ధిదారులకు ఉచిత వైద్య శిబిరం



రాయికల్(ప్రశ్న న్యూస్) ప్రభుత్వ పాఠశాల రాయికల్ లో సిఎస్సి హెల్త్ కేర్ మరియు తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి ఆధ్వర్యంలో శనివారం లేబర్ కార్డు దారులకు యాభై రకాల సంపూర్ణ ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు నూటా యాభై మంది లేబర్ లబ్ధిదారులు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోర్డి నేటర్ శ్రీనివాస్,క్యాంప్ ఇంచార్జి రఫీ, సామాజిక కార్యకర్త మల్యాల శ్రీనివాస్, సి ఎస్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి లో వసూళ్ల దందా

# నిరుపేదల ఆ"వేదన"

**అధికార యంత్రాంగం రాజకీయ ప్రమేయంతో చెలరేగిపోతున్న అస్మదీయులు**
**పేద మధ్యతరగతి ప్రజల మానసిక వేదనకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న వైనం**
**డివిజన్లో ఎమ్మెల్యే పర్యటన,**
**సార్, సార్ అంటూ వెంటపడిన సామాన్యుడు.**
**ఇల్లు కట్టుకుంటే "కప్పం"కట్టాలంటు బెదిరింపులు.**
**టౌన్ ప్లానింగ్ యంత్రాంగం, విలేకరులు, స్థానిక నేతలు వసూల్.**
**అంజయ్య నగర్లో ఇల్లు కడితే ఐదు, పది లక్షలు అస్మదీయులకు అప్పజెప్పాలా.**
**హైదరాబాద్ కొత్వాల్: బెదిరిస్తే, టూల్ ఫ్రీ నెంబర్ "100"లేదా 9490616555.**
**రాచకొండ కమిషనరేట్ టూ ఫ్రీ నెంబర్ ఎక్కడా ?**
**అక్రమ వసూళ్లు ఉపేక్షించేది లేదు, పోలీసులకు ఫిర్యాదు**
**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముద్దం.**

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకుట్పల్లి నియోజకవర్గంలోఏం జరుగుతుందో తెలుసా ?అన్ని డివిజన్లకి అతీతంగా బోయిన్పల్లి డివిజన్ పరిధిలోనిఅంజయ్య నగర్లో గత కొన్నేళ్లుగా స్థానిక ప్రజలు అహర్నిశలు కష్టపడి జీవితాంతం శ్రమించి గూడు నిర్మించుకుంటున్న పేదల జీవితాలను కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఆర్థిక అవసరాల కోసం చిన్నాభిన్నం చేస్తున్నారు. ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ లోని బోయిన చెరువు ఆనుకుని ఉన్న పరిసర ప్రాంతాల్లో బక్కచిక్కిన నిరుపేదలు వందల సంఖ్యలో నివసిస్తున్నారు.ఆ ప్రాంతం అంతా సిఎస్ "14"కి అలాగే కట్టకిందా చెరువు పరిధిలో పేదలు గతంలో గుడిసెలు వేసుకొని తలదాచుకునేవారు.కాలక్రమేణా కుటుంబ సభ్యులు సంఖ్య పెరగడం ఇల్లు చిన్నది కావడం స్తోమత బట్టి నిర్మాణాలు చేపడుతుంటే కూకుట్పల్లి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ యంత్రాంగం అడ్డుకునేది.దిక్కు చితకా అనుమతులు కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణాలు చేసిన లాభం లేకపోవడంతో,గట్టిగా నిలదీయడంతో ఆ ప్రాంతంలో అధికారికంగా అనుమతులు సాధ్యం కాదని తేల్చారు ఉన్నత అధికారులు.చేసేది ఏమీ లేక స్థానిక కార్పొరేటర్ సహాయ సహకారంతో ఉన్నదాట్లో కాస్త భవన నిర్మాణం చేసుకోవడం మొదలెట్టారు .ఈ నేపథ్యంలో స్థానిక లీడర్స్ ఆ "లొసుగులను"దృష్టి కి పెట్టుకొని పేదల నుంచి అందిన కాడికి దోచుకోవడం మొదలు పెట్టారు.ఇది ఆనవాయితీ గా మార్చుకున్న అస్మదీయులకు డివిజన్ విలేకరులు తోడుకావడంతో అడ్డు అదుపు లేకుండా ఇష్టానుసారంగా "చితికిన బతుకులపై ప్యాలాలు"ఏరుకుంటున్నారు.ఇక అసలు విషయానికి వస్తే కూకుట్పల్లి నియోజకవర్గంలో పది కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి బోయిన్పల్లి డివిజన్కి వచ్చిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు స్థానిక సామాన్యుడు తనకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ బోరుమని ఏడుస్తూ సహాయం చేయండి సార్ అంటూ ఆవేదన వ్యక్తంచేశారు.
కట్టమైసమ్మ నగర్ పక్కనే ఉన్న పాత భవనంపై మరో అంతస్తు నిర్మిస్తున్న యజమాని అంకమ రావు వద్ద అక్రమ మార్గంలో డబ్బులు వసూలు చేశారు. కూకట్పల్లి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల సూచనల మేరకే అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వారే వీరి టార్గెట్. ఓవైపు అధికారులు అనుమతులు లేకుండానే భవనాలు నిర్మించుకోమని చెప్పడం, దానికి తోడు స్థానిక రాజకీయ నాయకులు ఒత్తిడి బెదిరింపుల, పేరుగాంచిన దినపత్రికలలో బోయిన్పల్లి పరిధిలో విధులు నిర్వహిస్తూ అందిన కాడికి దోచుకుంటూ అమాయకులను టార్గెట్ చేస్తూ డబ్బులను వసూలు చేస్తున్నారు.హస్మత్ పేట చెరువు కట్ట పక్కనే పాత భవనం పై నిర్మిస్తున్న మరో అంతస్తు విషయంలో గతంలో ఐదు లక్షల రూపాయలు వసూలు చేయడమే కాకుండా, ప్రస్తుతం పాత భవనం పై నిర్మాణం చేసుకుంటుంటే లక్షల రూపాయలు డిమాండ్ చేస్తూ మానసిక ఒత్తిడికి గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.డబ్బులు రానిపక్షంలో ఓవైపు అధికారులపై ఒత్తిడి తీసుకువస్తూ స్థానికంగా ఉన్న రాజకీయ



నాయకుల ప్రోద్బలం తోడై తోడేళ్ల మాదిరిగా పేదలను బక్షిస్తున్నారు. కూకట్పల్లి నియోజకవర్గం బయటకు ఒక మణిహారంగా కనిపించినప్పటికీ లోలోపల కొన్ని డివిజన్లలో ను,అది ముఖ్యంగా బోయిన్పల్లి డివిజన్ పరిధిలో పేదరికానికి చెందిన మధ్య తరగతి కుటుంబానికి చెందిన ప్రజలు నివసించడం కూలీనాలే చేసుకుంటూ రూపాయి రూపాయి వెనకేసుకుని నూతన నిర్మాణం చేసుకోవాలని కొత్త ఆలోచనతో ముందుకు వస్తు ఆదిలోనే హంస పాదు అంటూ అష్టదిగ్బంధనం చేసి అందిన కాడికి దోచుకుంటున్నారు. ముఖ్యంగా బోయిన్పల్లి డివిజన్లో లెక్కకు మించిన అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే టౌన్ ప్లానింగ్ విభాగం పట్టించుకోకుండా, వారికి అనుమతులు మంజూరు చేస్తే జిహెచ్ఎంసి కి ఖజానా వస్తుందనే ఎంగిత జ్ఞానం లేకుండా వ్యవహరిస్తు న్నారు.అదిగాక టౌన్ ప్లానింగ్ ఉన్నత అధికారుల నిర్లక్ష్యమే కింది స్థాయి సిబ్బంది లాలూచీ గా వ్యవహరించడమే స్థానికుల సహాయ సహకారాలతో "తలా పాపం తిలపిడకడు అన్న చందంగా" వచ్చిన సొమ్మును పంచుకుంటున్నారు.. ఈ క్రమంలో బోయిన్పల్లి డివిజన్ పరిధిలో ఉన్న అంజయ్య నగర్ సిఎస్ 14 కు చెందిన స్థలంగా ప్రభుత్వం గుర్తించినప్పటికీ అక్కడ నిర్మాణాలు అనుమతి లేకుండా కట్టుకోవడం తప్ప మరో దారి లేకపోవడంతో ఇలాంటి అస్మదీయులకు వసూళ్ల వేదికగా మారింది. ఆసియాలో అతిపెద్ద కూరగాయల మార్కెట్ గా పేరుగాంచిన బోయిన్పల్లి మార్కెట్ లో హమాలీలు గా విధులు నిర్వహించే వారే ఎక్కువగా నివాసం ఉంటున్నట్లు సమాచారం.. అమాయకులను లక్ష్యంగా చేసుకొని లక్షకు తగ్గకుండా వసూళ్లకు తెరలేపుతూ ఇస్తారా చస్తారా అంటూ స్థానిక చోటామోటా లీడర్లతో ఫోన్లు చేయిస్తూ వీడియోలు చిత్రీకరిస్తూ సామాజిక మాధ్యమాలలో వైరల్ చేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నిన్న కూకట్పల్లి



నియోజకవర్గం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు 10 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తూ అందజే బోయిన్పల్లి డివిజన్ కు రావడంతో బాధితుడు ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్నాడు. విషయం గురించి ఆరా తీయగా చిన్నపాటి నిర్మాణం చేపడుతున్న తనలాంటి మధ్యతరగతి వ్యక్తిపై బెదిరింపులకు పాల్పడుతూ వారికి కప్పం కట్టాలంటూ కనికరం లేకుండా కాసులు కురిపించాల్సిందే అంటూ హుకుం జారీ చేస్తున్నారు.

### బాధితుని వివరణ: తప్పు చేస్తే

ఉన్నత అధికారులు చర్యలు చేపడుతారు, అవసరమైతే గతంలో బిఆరెఎస్,(బిల్డింగ్ రెగ్యులరైజేషన స్కీం)బిపిఎస్(బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం) ద్వారా రెగ్యులరైజేషన చేస్తారు.కానీ స్థానికంగా నేతలు,టౌన్ ప్లానింగ్ సిబ్బంది, విలేకరుల టార్చర్ కి ఆత్మహత్య చేసుకోవాలన్పిస్తుంది, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పోలీసులకు ఫిర్యాదు చెయ్యమని ధైర్యం చెప్పారు.
ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వివరణ:భవన నిర్మాణాల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడితే ఎవరినైనా ఉపేక్షించేది లేదని సహించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు.. అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలంటూ బాధితులకు భరోసా ఇచ్చారు..ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కార్పొరేటర్ మొత్తం నరసింహా యాదవ్ వివరణ: బిఆర్ఎస్ కార్యకర్త అయిన, రక్త సంబంధీకులైన ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే సహించేది లేదని, బాధితులు తన వద్దకు వస్తే న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో ఇదే అంజయ్య నగర్ లో ఎన్నో నిర్మాణాలు చేపడుతుంటే స్వయంగా నేనే వారి వద్ద ఉండి సహాయం చేసిన దాఖలాలు ఎన్నో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.100 కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే ఇలాంటి ఆరోపణలు వాస్తవమైతే ఒకవైపు ఎమ్మెల్యే ,మరోవైపు నేను కచ్చితంగా చర్యలు తీసుకోవడానికి వెనుకాడే ప్రసక్తే లేదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ.గోవర్ధన్ గౌడ్,డి ఈ.బాలకృష్ణ,ఏ ఈ.అరవింద్ రావు,ఏ ఈ.తేజ వాటర్ వర్క్స్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మక్కలనర్సింగ్ రావు, బిఆరెఎస్ సినియర్ నాయకులు కర్రీ జంగయ్య, బల్వంత్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు ఇజాజ్ బాయ్,బోయిన్పల్లి డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్ బాయ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, డివిజన్ జనరల్ సెక్రటరీ హరి నాథ్,బిఆరెఎస్ సినియర్ నాయకులు పోచయ్య,మట్టి శ్రీనివాస్,జాంగీర్, మల్లేష్ యాదవ్,ఉదయ రాణి,మిరాజ్ సలీం,జెకె అశోక్, గోపాల్, కనకరాజు, అశోక్, మధుకర్, నరసింహ, గణేష్, అరుణ్, శ్రీనివాస్ రెడ్డి, ఫిరోజ్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపయ్య నిమజ్జనం







భడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) గత పది రోజులుగా ఘనంగ పూజలందుకున్న గణపయ్య గంగమ్మ ఒడి చేరేందుకు సిద్ధమవుచున్నాడు. అత్యంత కొలాహలంగా ఈ నెల18న వినాయకచవితి పండగతో ప్రారంభమైన గణేష్ నవరాత్రులు నిన్నటితో ముగియడంతో నిమజ్జన కార్యక్రమాలు ఊపందుకోగా విభిన్న అకృతులలో కొలువైన గణేషులు క్రమక్రమంగా నిమజ్జనం అవుచున్నారు. ఈ నేపధ్యంలో అత్యంత సుందరంగా విద్యుత్ దీపాలతో అహ్లాధకర వాతావరణంలో ఏర్పాటు చేసిన మండపాలలో కొలువై నవరాత్రుల పూజలు అందుకున్న గణేష్ లు నిమజ్జనానికి బయదేరగా మండపాల వద్ద సందడి నెలకొని నగర రోడ్లన్ని జనసంద్రంగా మారిపోయాయి. ఇదిలాఉండగా నవరాత్రుల అనంతరం నిమజ్జన సమయంలో ముఖ్యమైన ఘట్టం గణేష్ లడ్డు, కలషం వేలం వేయడం. ఈ వేలం పాటలో పాల్గోనే వారితో పాటు ఈ అద్భుత ఘట్టాన్ని తిలకుంచే వారితో వినాయక మండపాలు కిటకిట లాడుచున్నాయి. ఈ నేపధ్యంలో భడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీసాయి బాలాజీ హొమ్స్ పేస్-2 రోడ్డు నంబర్-1లో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డు, కలశం వేలాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించగా వేలం పాటలో పాల్గోన్న భరత్ కుమార్.సంతోజు,శివ కుమార్.సంతోజు రూ.28000 లకు కలషాన్ని దక్కించుకోగా, రోడ్ నంబర్ 10 చెందిన సచిన్ రూ.70000 లకు లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కలషం దక్కించుకున్న భరత్ కుమార్, శివకుమార్, మాట్లాడుతు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తు గత బుదవారం నాడు కల్వకుర్తి పట్టణం లోని తిలక్ నగర్ కాలనీ లో లడ్డు వేలంలో పాల్గోని రూ.55116 లకు లడ్డును దక్కించుకోగా నేడు గణేష్ పూజా కలషాన్ని దక్కించుకోవడం ఎంతో సంతోషకరమైన సంఘటన అన్నారు. కలషం,లడ్డు వేలం అనంతరం గనేష్ విగ్రహన్ని ప్రత్యేక వాహణం పైకి చేర్చి భక్తి శ్రద్దలతో నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమాలలో పవన్ కుమార్, రాజ్ కుమార్ మెహర్ నాథ్, ఉదయ్ కుమార్. మనోహర్, రామేశ్వర్ రెడ్డి. నారాయణరెడ్డి. శ్రీహరి. లక్ష్మినారాయణ, రాములు, ప్రశాంత్ కుమార్ ప్రవీన్ కుమార్, సాయికుమార్, నర్సిహరావు, భరత్ కుమార్ సంతోజు, శివకుమార్ సంతోజు, విష్ణు, జైపాల్, భరత్, గణేష్, ధేవిదాస్, సంపత్, హేమంత్. విశాల్, యశ్వంత్ తో పాటు భారీగా కాలనీ మహిళలు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



రాయికల్(ప్రశ్న న్యూస్) రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో ముఖ్యమంత్రి సహాయనిధి కార్యక్రమం నిర్వహించారు.మండలానికి చెందిన డెభై రెండు మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన ఇరువై లక్షల ఇరువై వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు, ఆపదలో ఉన్నవారికి చేయుత గా సహాయ నిధి ఉపయోగపడుతుందని అన్నారు.అనంతరం చింతలూరు గ్రామానికి చెందిన కండ్లపల్లి గంగాధర్ అనే రైతు ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి భార్య లక్ష్మికి రైతు భీమా పథకం ద్వారా మంజూరైన 5 లక్షల ప్రొసీడింగ్ కాపీని, పి ఎంపి అర్ ఎంపి భవనానికి 5 లక్షల విలువగల ప్రొసీడింగ్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో,రాయికల్ మండల నాయకులు పాల్గొన్నారు.

# అక్క నీ గెలుపు పక్కా నందమూరి నగర్ ముద్దు బిడ్డ

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే నియోజకవర్గంలోబిఆరెఎస్ అభ్యర్థి లాస్యనందిత ప్రచారానికి స్పీడ్‌పెంచింది. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఆరో వార్డులో నందమూరి నగర్లో ఉదయం పాదయాత్ర మొదలు పెట్టారు.స్థానిక బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ నేతృత్వంలోసినియర్ బిఆరెఎస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని ఇంటి ఇంటికి తిరుగుతూ సిఎం కేసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గొప్ప తనాన్ని వివరిస్తూ, దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణా రాష్ట్రం లో ప్రజల మనస్సు తెలిసిన సిఎం కేసిఆర్ ఈ పథకాలు ప్రవేశ పెట్టి పెదనిరుపెదలు మనస్సును దోచుకున్నారు. పథకాల గొప్పతనం, వాటి ద్వారా ప్రయోజనాలు ప్రజలకు వివరించిన అభ్యర్థి లాస్యనందిత.అలాగే దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న కి సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం గత ముప్పై ఏళ్ల అనుబంధం పెనవేసుకుందన్నారు.ఆ మూడు దశాబ్దాలుగా ప్రజలకు సేవలు అందించారు,అదే బాటలో నేను నడుస్తాను నన్ను ఆశీర్వదించండి అంటున్నారు.బిఆరెఎస్ అభ్యర్థి లాస్యనందిత.అలిగే మరేమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుంటూ తనపరిధిలో ఉన్నవి అక్కడిక్కడేపరిష్కారిస్తున్నారు . నాగపూర్ హైవే కి ఆనుకొని ఉన్న నందమూరి నగర్ చాలా బాగుంది, దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న ఎప్పుడూ నందమూరి నగర్, బాపూజీ నగర్, మహాత్మా నగర్,కాంట బస్తీల గురించి స్వయంగా తన తండ్రి ప్రజల బాగోగులు మాతో పంచుకునేవారంటు గతాన్ని గుర్తు చేసుకొని స్థానిక ప్రజలకు



వివరించారు.పాదయాత్రలో ముఖ్యంగా "డబుల్ బెడ్ రూం"ప్రస్థానం రావడంతో అందరికీ నచ్చజెప్పినా లాస్యనందిత అలాగే భవిష్యత్తులో అర్హులకుదగ్గరుండి ఇప్పించే బాధ్యత మాదే అంటూ హామీ ఇచ్చారు స్థానిక మహిళలు.జై సాయన్న జై జై సాయన్న అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఏదేమైనా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత సమయం వృదా చేయకుండానియోజకవర్గం పరిధిలో ప్రతి గల్లీ, కాలనీ వదలకుండా ప్రజలతో మమేకమైతున్నారు .ప్రజల నుంచి సానుకూల స్పందన రావడంతో మరింత బలం చేకూరడంతో



పాదయాత్రకు పదును పెడుతున్నారు.అదిగాక స్థానిక బిఆరెఎస్ సినియర్ నాయకులు, కార్యకర్తలు అభ్యర్థి లాస్యనందిత కి చేరువై గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, బిఆరెఎస్ సినియర్ నాయకురాలు నివేదిత, విద్యావతి, బిఆరెఎస్ సినియర్ఉ ద్యమకారులు వెంకటేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, కృష్ణ, గోవింద్ ముదిరాజ్, బిఆరెఎస్ కంటోన్మెంట్ ఆర్గనైజ్ సెక్రటరీ శత్రువు మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ భోగ శ్రావణీ





జగిత్యాల (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రారంభించడానికి ఈనెల 3న నిజామాబాద్ జిల్లా కేంద్రానికి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా ఆయన పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ భోగ శ్రావణీప్రవీణ్ కోరారు. ఈసారి తెలంగాణలో రూ. 21,500 కోట్ల పనులు ప్రారంభం కానున్నాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో తెలంగాణలో అనేక అభివృద్ధి పనులకు రూ. 9 లక్షల కోట్లను ఖర్చు చేసిందని గుర్తు చేశారు. అయితే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు ప్రధానమంత్రి వస్తే హాజరుకాని కేసీఆర్ కు సీఎంగా ఉండే నైతిక హక్కులేదన్నారు.నిజామాబాద్ నుంచి రామగుండంలోని ఎన్టీపీసీలో రూ.6 వేల కోట్లతో నిర్మించిన 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ తెలంగాణ ప్రజలకు అంకితం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. అదే విధంగా తెలంగాణలోని 20 జిల్లా కేంద్రాల్లోని ఆసుపత్రుల్లో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ మిషన్లో భాగంగా రూ.516.5 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ లకు శంకుస్థాపన చేశామని, బీఆర్ఎస్ అధిష్టానం ఈ విషయాన్ని మననం చేసుకోవాలని సూచించారు. రూ.305 కోట్లతో విద్యుదీకరణ పూర్తయిన ధర్మా బాద్ - మనోహరాబాద్ రైల్వే లైన్ జాతికి అంకితం చేశారని, మనోహరాబాద్-సిద్ది పేట కొత్త రైల్వేలైన్ ప్రారంభం కానుందని పేర్కొన్నారు.ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా ఈనెల 3న జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# బంజారా కమ్యూనిటీ హాల్ నిర్మాణ భూమిపూజలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో గల డబుల్ బెడ్‌రూం గృహ సముదాయం వద్ద నిర్మించనున్న బంజారా సేవాలాల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే కే పి వివేకానంద్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు ముఖ్యఅతిథులుగా విచ్చేసి, మేయర్ కోలన్ నీల గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, కార్పొరేటర్ బాలాజీ నాయక్ లతో కలిసి భూమి పూజలో పాల్గొన్నారు. కమ్యూనిటీ హాల్ స్థలం కోసం కృషి చేసి ఈ రోజు భూమి పూజ చేసుకుంటున్నందుకు బంజారా సేవాలాల్ సభ్యులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, ఎన్.ఎం.సీ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ల అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు,



ఎన్.ఎం.సీ ఆయా విభాగాల అధికారులు, కాలనీల



అసోసియేషన్ సభ్యులు, బస్తీ వాసులు, స్థానికులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో రూ. 7.6 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం ఎమ్మెల్యే కె పి వివేకానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణ రావులతో కలిసి 3, 4, 6, 22, 23, 24, 2వ డివిజన్ల పరిధిలో ప్రగతి యాత్రలో భాగంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్లు కలిసి పాద యాత్ర చేశారు. పాదయాత్రలో భాగంగా 16 చోట్ల రూ. 7 కోట్ల 6 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నిధుల కొరత లేకుండా దశలవారీగా నిజాంపేట్‌ని అభివృద్ధి పరుస్తున్నామని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోనే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ని ఒక ఆదర్శవంతమైన మున్సిపల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, స్థానిక డివిజన్ స్వతంత్ర్య కార్పొరేటర్లు శ్రీరాములు, వెంకట రామయ్య, వాణీ, పైడి మాధవి, సుజాత, లక్ష్మి కుమారి, బిఆర్ఎస్ కార్పొరేటర్ జి. శ్రీనివాస్ యాదవ్, ప్రజాప్రతినిధులు, కో-ఆప్షన్ సభ్యులు, ఎన్.ఎం.సీ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్.ఎం.సీ ఆయా విభాగాల అధికారులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, బస్తీ వాసులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ ఆధీనంలో పని చేయాలి

## జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల(ప్రశ్న న్యూస్) ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఎన్నికల కమీషన్ ఆధీనంలో పనిచేయాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా పేర్కొన్నారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ టీం లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు ప్రశాంతంగా ఎలాంటి సమస్యలకు తావులేకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ప్రవర్తన నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని, ప్రజలను ఇబ్బంది పెట్టె విధంగా విధులు చేపట్టరాదని సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, ఆయా సంబంధిత టీం లు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధులపై ప్రతీ ఒక్కరు అవగాహన, ప్రతీ అంశం తెలిసి ఉండాలని అన్నారు. సకాలంలో నివేదికలు సమర్పించాలని సూచించారు. భారతీయ పౌరులెవరైనా ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నంబర్ కు తెలియజేయవచ్చని, అట్టి సమ్మతమైన ఫిర్యాదును పరిష్కరించవలసి ఉంటుందని తెలిపారు. అనధికారికంగా డబ్బు, ఇతర వస్తువులు రవాణా చేస్తున్నట్లయితే వాటిని పట్టుకుని నిబంధనల మేరకు చర్యలకు ప్రతిపాదించాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది సమన్వయంతో సమిష్టి కృషితో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సజావుగా నిర్వహించాలని అన్నారు. అంతకుముందు కొరుట్ల ఆర్డిఓ రాజేశ్వర్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనకూడదని సూచించారు. ఎన్నికల సందర్భంలో అనధికారికంగా రవాణా జరుగుతున్న డబ్బు, ఇతరాత్ర సరుకులు, వస్తువులు వంటి వాటిని సీజ్ చేయడం



జరుగుతుందని, అట్టి వాటిని సాక్ష్యాధారాలతో నిరూపించిన పక్షంలో సదరు వాటిని రిలీజింగ్ కమిటి మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, మాస్టర్ ట్రైనర్ తిరుపతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# భారీ ధర పలికిన యం.ఎన్.కే టీం అసోసియేషన్ లడ్డు



భడంగ్ పేట్ (ప్రశ్నాన్యూస్) భడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వెంకటాద్రి నివాస్ కాలనీ, రోడ్ నెంబర్ 3 లో యం.ఎన్.కే టీం అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేటర్ మొక్క నరేంద్ర కుమార్ ఆద్యక్షతన నిర్వహించిన మహ గణపతి లడ్డు వేలం పాటలో పాల్గోన్న సలుకుటి సురేందర్ రెడ్డి రూ.9 లక్షలకు లడ్డును దక్కించుకున్నారు. గతంలో భడంగ్ పేట్ మహా గణపతి లడ్డును రూ.10,5000 లకు కైవసం చేసుకోగా వరుసగా గణపతి లడ్డును దక్కించుకోవడం వలన వ్యాపారం భాగా రనిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో యం.ఎన్.కే టీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవాల కు సంబంధించిన పనులు ను పూర్తి చేయాలి

## జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష





జగిత్యాల(ప్రశ్న న్యూస్) జిల్లాలో ప్రారంభించనున్న పలు ప్రారంభోత్సవాల కు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని, ప్రారంభోత్సవాల కు సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. వచ్చే నెల 3 జిల్లాలో రాష్ట్ర ఐ. టి., మునిసిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి లలో ప్రారంభించుకోనున్న కార్యక్రమాలలో భాగంగా శనివారం జగిత్యాల లోని హేలీ ప్యాడ్, జిల్లా పోలీసు కార్యాలయం , నూకపల్లి లోని డబుల్ బెడ్ ఇల్లు, సమీకృత వెజ్ నాన్ వెజ్ పనులను ఎస్పీ , అదనపు కలెక్టర్లు తో కలిసి పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని, ఇంచార్జి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో ఎస్పీ భాస్కర్, అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర, ఆర్డీఓ నరసింహ మూర్తి, సంభందిత ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో రోడ్లు బాగు చేయాలని

## కోతి బొమ్మలకి బీజేపీ వినతి పత్రం



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో గత మూడు సంవత్సరాలుగా రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చడానికి ఐదు కోట్లు నిధులు కేటాయించినా అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్య వైఖరి, గుంతల సమస్య మరమ్మతులు చేయకపోవడంను నిరసిస్తూ శనివారం ప్రగతి నగర్ త్రీ మంకీస్ సెంటర్ వద్ద బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం కోతులకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి నాయకులు, కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో వివిధ కాలనీలో రోడ్లు, మెయిన్ రోడ్లు కూడా పూర్తిగా గుంతల మయమై కనీసం వాహనాలు మనుషులు నడవడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కార్పొరేషన్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు దాదాపు ప్రతి డివిజన్‌కు రూ. 15-20 లక్షలు రోడ్ల మరమ్మత్తుల కోసం కేటాయించడం జరిగిందని, దాదాపు కార్పొరేషన్ పరిధిలో అన్ని డివిజన్లో కేటాయించిన మొత్తం దాదాపు 5 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ప్రతి డివిజన్లో ప్రతి కాలనీ రోడ్డు గుంతలు లేకుండా ఉండడం చాలా అరుదు అన్నారు. కార్పొరేషన్ ఏర్పడిన నాటి నుంచి వేసిన సిసి రోడ్లు, బీటి రోడ్లు కూడా మరమ్మతుకు రావడం కొత్త రోడ్లన్నీ నాణ్యత ప్రమాణాల విషయంలో మున్సిపల్ అధికారులు చిత్తశుద్ధి ఏవిధంగా ఉందో అర్థమవుతుందని, కొత్త పనుల్లో నాణ్యత ప్రమాణాలు లేకపోవడం పైగా 25 శాతం కమిషన్లు తీసుకోవడం వల్ల నాణ్యమైన రోడ్లు రాకపోవడం అదే విధంగా వేసిన కొత్త రోడ్లు, పాత రోడ్లనే డ్రైనేజీ లైన్ ల కోసం తవ్వడం ప్యాచ్ వర్క్ లు నాణ్యత ప్రమాణాల ప్రకారం చేయకపోవడం వల్ల పదే పదే రోడ్లపై గుంతలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రతి సంవత్సరం నిజాంపేట్ కార్పొరేషన్ కౌన్సిల్ ప్రతి డివిజన్లో రోడ్ల గుంతలు పూడ్చడం కోసం ప్రతి డివిజన్ కి సంవత్సరానికి రూ. 5 లక్షలు కేటాయించిన డబ్బులు కూడా వాటి కోసం వాడకుండా వేరే పనులకు మళ్లిస్తున్నారని, తెలంగాణ మున్సిపల్ చట్టం2019 ప్రకారం ప్రజల మౌలిక వసతులు కల్పించడం నిజాంపేట్ కార్పొరేషన్ కౌన్సిల్ బాధ్యత కానీ ఎమ్మెల్యే, మేయర్ ప్రతిసారి మోడల్ కార్పొరేషన్ అని చెప్తారు కానీ కనీసం మౌలిక వసతులైన రోడ్లను కూడా బాగు చేయకుండా మోడల్ కార్పొరేషన్ ఏ విధంగా చేస్తారని ఎద్దేవా చేశారు. తక్షణమే కేటాయించిన నిధులు ఆధారంగా యుద్ధ ప్రాతిపదికన కార్పొరేషన్ పరిధిలో అన్ని కాలనీలలో సిసి, బీటీ రోడ్ల మరమ్మతులు చేయాలని అదేవిధంగా జేఎన్‌టీయు- గ్రీన్ బావార్చి- కోకో కోల సర్కిల్, నిజాంపేట క్రాస్ రోడ్ నుంచి బాచుపల్లి వరకు మెయిన్ రోడ్ లని ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని, లేనియెడల ప్రజలతో కలిసి నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరి%శీ%చ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర జాయింట్ కన్వీనర్ దాసి నాగరాజు, పార్లమెంట్ కో కన్వీనర్ డాక్టర్ రాజు, మేడ్చల్ జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, సెక్రటరీ శేషారావు, అధికార ప్రతినిధి కౌశిక్ నాయుడు, కార్యవర్గ సభ్యులు సతీష్ కృష్ణ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కో%శీ%కీ రాము, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మాధవరావు, బీజేవైఎం ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు రమేష్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ లో చేరిన బట్టుపల్లి గ్రామస్తులు.

**చందుపట్ల సునీల్ రెడ్డి మీకు అండగా ఉంటాను**



మంథని( ప్రశ్న న్యూస్ )పార్లమెంట్ కన్వినర్ మల్లికార్జున్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో మంథని మండలం బట్టుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సుమారు 50 మంది గ్రామస్తులు బీజేపీ పార్టీ లో చేరారు వీరికి సునీల్ అన్న,మల్లికార్జున్ కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు మన ప్రధానమంత్రి చేస్తున్న అభివృద్ధికి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, అవినీతి టీఆర్ఎస్ పాలనపై విరక్తి చెంది , మంథని ప్రాంతంలో మార్పు కొరకు సునీల్ రెడ్డి తో కలిసి పనిచేయాలని ఉద్దేశంతో బిజెపి పార్టీలో చేరుతున్నట్టు వారు వెల్లడించారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీకి రోజురోజుకీ జనాల్లో ఆదరణ పెరుగుతుందని , కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు మనుగడ లేదని అభివృద్ధి సంక్షేమ పథకాలు కేవలం బీజేపీ పార్టీతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు రోజురోజుకి బిజెపి పార్టీలో చేరికలే దానికి నిదర్శనమని 40 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్, 10 సంవత్సరాలు పాలిస్తున్న బీఆర్ఎస్ మంథని ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యం, మన ప్రాంతం నుండి నీళ్లు, బొగ్గు, ఇసుక తరలించుకుంటూ పోతూ మనకి ఏ విధమైన అభివృద్ధి చేయడం లేదు, సంక్షేమ పథకాలు కూడా అధికార పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారు, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఇక్కడున్న ప్రజాప్రతినిధులకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు ఈకార్యక్రమంలో.జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్, మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి అరె ఓదెలు, ఉప అధ్యక్షులు రేపాక శంకర్, పత్తి మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు కొరబోయిన మల్లికార్జున్, అలవేణి సమ్మయ్య,గాడేపు కృష్ణ, లంబు అమరేందర్ రెడ్డి, బూడిద విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు తీపి కబురు

## త్వరలోనే నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ





జగిత్యాల(ప్రశ్న న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం నూకపల్లి అర్బన్ కాలనీలో నిర్మించిన 4,520 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి రంగం సిద్ధమవుతోంది. అక్టోబర్ 3న జగిత్యాల జిల్లాలో రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనలో పంపిణీ చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. శరవేగంగా ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు సాగినప్పటికీ మౌలిక వసతుల కల్పనకు కావలసిన నిధుల కొరతతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ కొంత ఆలస్యం జరిగినట్లు తెలుస్తోంది. అయితే జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మౌలిక వసతుల కల్పనకు కావలసిన నిధుల కొరతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో అర్బన్ కాలనీలో దాదాపు పనులు పూర్తయినట్లు తెలుస్తోంది.

**అర్హులకే డబుల్ బెడ్ ఇల్లు**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ,అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించనున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.ఐటి పురపాలక శాఖ మంత్రివర్యులు కేటీఆర్ జగిత్యాలలో డబల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి అక్టోబర్ 3న రానున్న నేపథ్యంలో డబల్ బెడ్ రూం ఇండ్ల వద్ద పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ అర్హులకే డబల్ ఇండ్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అర్బన్ హౌసింగ్ కాలనీ కేసీఆర్ నగర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం దాదాపు పూర్తయిందని అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని,అధికారులు చర్యలు చేపట్టారు అని, ఇదివరకే 3500 మందిని ఎంపిక చేశామని అన్నారు. రిజర్వేషన్ ప్రకారం ఇళ్ల ఎంపిక ప్రక్రియ చేస్తున్నామని అర్హులు అందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అవుతాయని ఆందోళన పడవద్దని అన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు అయి ఉండి రాని వారికి రెవెన్యూ అధికారుల చేత సర్వే చేయిస్తామని, ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రహమాన్, డీ ఈ మిలింద్ రాజేశ్వర్, ఏ ఈ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసు మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కు అందజేసినారు



మంథని (ప్రశ్న న్యూస్ )తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంథని మున్సిపల్ లో చైర్పర్సన్ పుట్ట శైలజ కి కమిషనర్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ పాల్గొని మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అలోపు ఆంధ్ర ప్రదేశ్ లో ఇస్తున్నట్టు వేతనాలు చెల్లించాలని, లేబర్ కోట్లు రద్దు చేయాలని, కార్మికుల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని వారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్ష, కార్యదర్శులు గడిపల్లి మల్లేష్, చిప్పకుర్తి చందు, కోశాధికారి సింగారపు గట్టయ్య, మున్సిపల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



మంథని( ప్రశ్న న్యూస్ ) పెద్దపల్లి జిల్లాలోని మంథని నియోజకవర్గం రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ మండలాలు పాలకుర్తిలోని నాలుగు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన దళిత బంధు, గృహలక్ష్మి, బీసీ బంధు, మైనార్టీ బందు పథకాలలో అర్హులను అధికారులు ఏ విధంగా గుర్తించడం జరిగిందో పూర్తి వివరాలు తెలుపుతూ జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి జిల్లా కలెక్టర్ ని కోరిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలోని మంథని, రామగిరి, కమాన్ పూర్, ముత్తారం మండలాలు పాలకుర్తిలోని నాలుగు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, మైనార్టీ బంధు ప్రభుత్వ పథకాలలో అర్హులను అధికారులు గుర్తించి మండల అభివృద్ధి అధికారుల ద్వారా లబ్దిదారులను విచారణ చేసి తుది జాబితా ప్రకారం జిల్లా అధికారులు అర్హులను గుర్తించి వారికి మాత్రమే ఈ పథకాన్ని అమలు చేస్తున్నందున, ఈ లబ్దిదారుల జాబితాలో అనర్హులైన వారిని కూడా గుర్తించినట్లు మా దృష్టికి వచ్చినందున ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బందు, బీసీ బందు, గృహలక్ష్మి, మైనార్టీ బందు ప్రభుత్వ పథకాలలో ఏ విధంగా అధికారులు గుర్తించడం జరిగిందో పూర్తి సమాచారం తెలుపుతూ జిల్లా అధికారులతో వెంటనే ప్రత్యేక సమావేశం నిర్వహించగలరని ఈ రోజు కలెక్టర్ ని కోరడం జరిగింది నిరుపేదలైన ఎవరికి అన్యాయం జరగవద్దని వారు కలెక్టర్ ను కోరినారు

# గాంధీ జయంతి సందర్భంగా. మంథని కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు.




మంథని (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 2 వ తేదీన గాంధీ జయంతి సందర్భంగా ఈరోజు మంథని కోర్టు లో సీనియర్ సిటిజన్ యాక్ట్ పై అవగాహన చదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఈ. భారతి మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్స్ కి అనేక చట్టాలు ఉన్న విషయం చాలామందికి తెలవదని అన్నారు. కొడుకులు తల్లిదండ్రులను చూసుకొని ఎడల కోర్టులో దావా వేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా వృద్ధులకి వృద్ధాశ్రమాలు ప్రభుత్వ పరంగా కూడా ఉంటాయని తెలిపారు.

మంథని ఆర్డీవో కార్యాలయంలో కూడా తల్లిదండ్రుల మెయింటెనెన్స్ కేసులు ఫైలింగ్ అవుతున్నాయని, పరిష్కారం కూడా చేపడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్లో సదస్సులో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రగోతం రెడ్డి ప్రధాన కార్యదర్శి సయేందర్ రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు బొట్ల ఆంజనేయులు, క్రీడా కార్యదర్శి కటకం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఆర్ల నాగరాజు, న్యాయవాదులు సుభాష్, శశిభూషణ్, సీనియర్ సిటిజెన్లు కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఫెల్ కాలనీకి ప్రజలకి ఆస్తి పన్ను మినహాయింపు అర్హత ఉంది

**కాలనీ కి మద్దతు అందించే తెలివైన నాయకుడు మనకు ఉన్నారా.?**

**18 సంవత్సరాలుగా అంతర్గత రోడ్లకు నోచుకోని కాలనీ**



మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్) ప్రజలు స్థానిక సంస్థలకి సక్రమంగా పన్నులు చెల్లిస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులకు సీఫెల్ కాలనీ వాసులు వినూత్న నిరసన తెలిపారు. గుంతలు పడిన రోడ్లపై తిరిగి తమ వాహనాలు మరమ్మతులకు గురతున్నాయని అందుకే తమ కాలనీకి ప్రజలకి ఆస్తిపన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని జి.హెచ్.ఎం.సీ. మల్కాజిగిరి సర్కిల్ ఉప కమీషనర్ కి వినతిపత్రం అందజేశారు.

18 సంవత్సరాల క్రితం వేసిన తమ కాలనీ రోడ్డు మొత్తం శిథిలం అయ్యి మొత్తం గుంతల మయమై, కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా ఐనా అధికారులు పట్టించుకోవడం లేదని, చుట్టు పక్కల కాలనీలు అన్నిటికి కొత్తగా రోడ్లు వేసి తమ కాలనీ రోడ్డు వేయ నందుకు తమ కాలనీకి ప్రజలకి ఆస్తిపన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని వారు కోరారు. మల్కాజిగిరి నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం 1500 కోట్లు మంజూరు చేసింది కానీ సీఫెల్ కాలనీ రోడ్డు వేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వినతిపత్రం ఇచ్చామని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుభాష్ ఇతర కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# ఢిల్లీలో లోకేష్‌కు సీఐడీ నోటీసులు

ఆశ్చర్యం కలిగిస్తోంది.సీఐడీ అధికారులు నా వద్దకు వచ్చినప్పుడు "మేం ఢిల్లీకి వస్తే లోకేశ్ కనబడడంలేదు, లోకేశ్ అక్కడున్నాడు, ఇక్కడున్నాడు" అంటూ మీరు ఎందుకు మాట్లాడారని వాళ్లను అడిగాను. అందుకు వాళ్లేమన్నారంటే మేం ఈ ఉదయమే విమానంలో ఢిల్లీ వచ్చాం. నేరుగా మీ వద్దకే వచ్చి నోటీసులు ఇస్తున్నాం అంతేతప్ప, మీ కోసం ఇంతకుముందెప్పుడూ మేం ఢిల్లీకి రాలేదు అని వాళ్లు కూడా స్పష్టంగా చెప్పారు. ఇలాంటి ప్రచారం పట్ల నేను నిరసన తెలుపుతున్నాను దర్యాప్తు అధికారికి కూడా చెప్పండి సీఐడీ కూడా దీన్ని ఖండించాల్సిన బాధ్యత ఉందని వారికి స్పష్టం చేశాను. అవసరమైతే ఈ విషయంలో దర్యాప్తు అధికారిపైనా, అవసరమైతే డీజీపీపైనా సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తామని వాళ్లతో చెప్పాను.నోటీసులు ఇవ్వడానికి వచ్చిన సీఐడీ అధికారులకు కాఫీ, టీలు ఇచ్చి నోటీసులో ఉన్నదంతా చదివి సంతకం పెట్టాను. అందులో ఉన్న సెక్షన్లపై నాకు పెద్దగా అవగాహన లేకపోవడంతో రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ ఆ సెక్షన్లను వివరించారు. నూటికి నూరు శాతం విచారణకు హాజరవుతాను. అందులో సందేహమే అక్కర్లేదు. వాళ్లలాగా వాయిదాలు అడగను. నాకున్న అవగాహన మేరకు జగన్, ఆయన కేసులకు సంబంధించిన వాళ్లు ఇప్పటివరకు 2 వేల సార్లు వాయిదా కోరారు. ఇదంతా ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాతే. ఆయన పదేళ్లుగా బెయిల్ పై బతుకుతున్నాడు. ఆయన గానీ, ఏ2 విజయసాయిరెడ్డి గానీ విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తప్పనిసరి. మేం ఏనాడూ తప్పు చేయలేదు కాబట్టి మాకు ఆ అవసరంలేదు. నాపై పెట్టింది దొంగ కేసు ఎలాంటి ఆధారాలు లేవు. మేం తప్పు చేసుంటే వాళ్లు ఆధారాలు చూపించి ఉండేవాళ్లు.అవగాహన లేని వాళ్లు నేను వెళ్లిపోయాననంటూ మాట్లాడుతున్నారు. నేను ఢిల్లీ వచ్చినప్పటి నుంచి అశోకా-50లో ఒక్క బ్లూ మీడియాతో తప్ప మిగతా మీడియాతో ప్రతిరోజూ మాట్లాడుతూనే ఉన్నాను కదా. నేను విదేశాలకు వెళ్లిపోయానని అన్నారు. అదే రోజున నేను రాష్ట్రపతిని కలిశాను. వాళ్ల లాగా పారిపోయే అలవాటు నాకు లేదు. వాళ్ల లాగా తల్లిని ఆసుపత్రిలో చేర్చి అరెస్ట్ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడంలేదు. మేం నీతి నిజాయతీగా పరిపాలించాం టీడీపీకి అధికారం కొత్త కాదు. ఏ తప్పు చేయలేదు కాబట్టే దమ్ము ధైర్యంతో నిలబడ్డాను. ఇవాళ సీఐడీ వాళ్లు వచ్చారు లవ్ లెటర్ ఇచ్చారు. సంతకం పెట్టి నేనో కాపీ ఉంచుకుని, వాళ్లకో కాపీ ఇచ్చాను. అక్టోబరు 4న కచ్చితంగా విచారణకు హాజరవుతా" అని లోకేశ్ స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌లో బీసీ నినాదం

పదవులు దక్కే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే బీసీ వాదాన్ని కొంతమంది తెరపైకి తెచ్చి బలంగా వినిపిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అధిష్టానం మాత్రం ఈ బీసీ నినాదాన్ని లైట్ తీసుకుంటున్నట్లే కనిపిస్తోంది.

# వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయండి

అధికారులు భావించే వారని ప్రధాని మోడీ తెలిపారు., అలాంటి స్థితి నుంచి సరికొత్త విధానాల ద్వారా వెనకబడిన ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం ఎలా అభివృద్ధి చేస్తోందో వివరించారు. యువ అధికారులు ఉద్యోగంలో చేరిన తొలినాళ్లలో వెనకబడిన ప్రాంతాల్లో సేవలందించాలని, నూతనోత్సాహంతో వాళ్లు పని చేయడమే ఈ మార్పులకు కారణమన్నారు. ఆశించిన స్థాయిలో పని చేసిన ఉద్యోగులకు తర్వాతి కాలంలో మంచి గుర్తింపు లభించిన విషయాన్ని ఈ సందర్భంగా వెల్లడించారు. కేంద్రం తీసుకొచ్చిన ఆకాంక్ష జిల్లాల విషయంలోనూ, ఇదే విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. దేశవ్యాప్తంగా వెనుకబడిన 100 ప్రాంతాలను గుర్తించాలని కేంద్ర ప్రభుత్వంలో పని చేస్తున్న వివిధ శాఖల కార్యదర్శులకు సూచించారు. ఆయా ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రధాని తెలిపారు. అధికారులు ఎవరైతే బ్లాక్ లెవల్‌లో మంచి ఫలితాలు తీసుకొస్తారో వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. స్వతంత్ర భారత్‌లోని ఉత్తమమైన పది పథకాల్లో ఆకాంక్ష జిల్లాల కార్యక్రమం ప్రధానమైనదని మోడీ వెల్లడించారు. ఈ కార్యక్రమం కేవలం నీతి ఆయోగ్ కార్యక్రమంగా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు. అధికారులు అభివృద్ధి 100 ప్రాంతాలు కచ్చితంగా జాతీయ సగటు అభివృద్ధి సూచీ అధిగమించాలని తెలిపారు. నెల వ్యవధిలో 100 వెనుకబడిన గ్రామాలను లేదా ప్రాంతాలను అభివృద్ధి చేసినట్లయితే, భవిష్యత్‌లో ఆ సంఖ్యను 1000కి పెంచడం పెద్ద కష్టమైన పనేం కాదన్నారు మోడీ.

## బీజేపీ వ్యూహాత్మక తప్పిదం

తెలంగాణలో రెండో స్థానం వస్తాది అనుకున్నారు కానీ కనీసం మూడో ప్లేస్ లో ఎక్కడ ఉంటుందో తెలియని స్థితిలో బీజేపీ ఉంది. ఈ తరుణంలో తెలంగాణ ఎన్నికల కోసం ఓ జంబో కమిటీని ఏర్పాటు చేశారు.వివిధ రాష్ట్రాలకు చెందిన బీజేపీ కీలక నాయకులు, కేంద్ర మంత్రులతో బిజెపి హై కమాండ్ ఓ కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఎన్నికల్లో అనుసరించాల్సిన తీరు, అభ్యర్థుల ఎంపిక, ఎలక్షన్ క్యాంపెయిన్ వంటి వాటిపై ఈ కమిటీ దృష్టి పెట్టనుంది. ఏపీ నుంచి బీజేపీ మాజీ అధ్యక్షుడు సోమ వీర్రాజుకు ఈ కమిటీలో స్థానం దక్కడం విశేషం. అటు కర్ణాటక, తమిళనాడు, గోవాల నుంచి బీజేపీ నాయకులకు ఈ కమిటీలో స్థానం దక్కింది. తెలంగాణ ఎన్నికల కమిటీలు ఇతర రాష్ట్రాల నాయకులకు చోటు ఇవ్వడం ఏమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.తెలంగాణ బీజేపీ అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్ ని తప్పించారు. ఆయన హయాంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో బలోపేతం అయిందని ఒక టాక్ ఉండేది. వచ్చే ఎన్నికల్లో అధికారానికి వచ్చే అవకాశం ఉందని లేకుంటే ప్రధాన ప్రతి పక్ష స్థానం అయినా దక్కే ఛాన్స్ ఉందని టాక్ నడిచింది. కానీ అనూహ్యంగా బండి సంజయ్ ను తప్పించి జాతీయ కార్యవర్గంలోకి తీసుకున్నారు. ఏపీ అధ్యక్షుడుగా ఉన్న సోము వీర్రాజును తప్పించారు. ఆయనకు మాత్రం మొండి చేయి చూపారు. ఇప్పుడు తెలంగాణ ఎన్నికల కమిటీలో సోము వీర్రాజుకు తీసుకున్నారు. బండి సంజయ్ ను ఎలా వినియోగించుకుంటారో తెలియడం లేదు. ఈ తరుణంలో తెలుగు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మక తప్పిదానికి పాల్పడుతోందని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

## బీఆర్ఎస్ అభ్యర్థుల రెండో జాబితా రెడీ.?

అభ్యర్థులతో త్వరలోనే రెండో జాబితాను ప్రకటించే అవకాశం ఉన్నట్టుగా సమాచారం. ఇక ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ కూడా అభ్యర్థుల ఎంపిక కోసం కసరత్తులు ప్రారంభించిన నేపథ్యంలో ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులపై క్లారిటీ వచ్చిన తర్వాత ఇప్పటికే ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలోనూ, బిజెపి లోను ఉన్న అసమ్మతి నేతలను ఎన్నికల సమయానికి కారు ఎక్కించాలని సీఎం కేసీఆర్ వ్యూహరచన చేస్తున్నారు. గత నెల 21వ తేదీన రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాలకు గాను 115 అభ్యర్థులను ప్రకటించింది బీఆర్ఎస్. మల్కాజ్ గిరిలో సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకి మరోమారు అవకాశం ఇచ్చింది. అయితే మైనంపల్లి హనుమంతరావు తాజాగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో ఆ స్థానంలో కొత్త అభ్యర్థిని, ఎంపిక చేయడంతో పాటు, మరి కొన్ని స్థానాలలో కూడా అభ్యర్థులను ఖరారు చేసింది. బీ ఆర్ఎస్ పార్టీ నుంచి జనగామ అభ్యర్థిగా రాజేశ్వర్ రెడ్డి , నర్సాపూర్ అభ్యర్థిగా సునీత లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి అభ్యర్థిగా మర్రి రాజశేఖర్ రెడ్డి, గోషామహల్ అభ్యర్థిగా నందకిషోర్ వ్యాస్ బిలాల్ పేర్లను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఇక నాంపల్లి నియోజకవర్గ అభ్యర్థి విషయంలో కూడా కీలక నిర్ణయం తీసుకోనున్నారు కేసీఆర్. ఏది ఏమైనా అన్ని రాజకీయ పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటిస్తున్న సీఎం కేసీఆర్ వచ్చే ఎన్నికలకు వేస్తున్న ఎత్తుగడలు ఆయనకు మంచి ఫలితాలను ఇస్తాయా? మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని కట్టబెడతాయా? అనేది వేచి చూడాలి.

# ఢిల్లీలో లోకేష్‌కు సీఐడీ నోటీసులు

మీడియాతో మాట్లాడుతూ, నోటీసుల అంశంపై స్పందించారు. "సీఐడీ అనేది వైసీపీ అనుబంధ విభాగంగా మారిపోయింది. లేని కేసులు ఉన్నట్టు చిత్రీకరిస్తున్నారు. ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను తీసుకువచ్చి కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. అసలు, ఇన్నర్ రింగ్ రోడ్డు అనేదే లేదు... కానీ పెద్ద కుంభకోణం జరిగినట్టు చిత్రీకరిస్తున్నారు.

# పంట పొలాలను తనిఖీ

**డోన్** డోన్ మండలం లోని పలు గ్రామాలలో వ్యవసాయ అధికారులు ఆకస్మికంగా పొలాలను తనిఖీ చేసారు, స్థానిక డోన్ మండలం లో శనివారం ఉదయం నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి టి . మోహన్ రావు ,వ్యవసాయ సహాయ సంచాలకులు పీ.అశోక్ వర్ధన్ రెడ్డి మల్యాపురం, ఉడుములపాడు, కామగానిగుంట్ల రైతు భరోసా కేంద్రాలలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంట నమోదు చేసిన కొన్ని సర్వే నంబర్లను సూపర్వైజర్ చెక్ క్రింద ముఖ్యంగా మామిడి తోటలో వేరుశనగ పంట సాగు చేస్తున్న రైతుల పొలాలను తనిఖీ చేయడం జరిగింది, అదేవిధంగా పంట నమోదు చేయించుకున్న రైతుల ఈ కేవైసీ పరిశీలించడమైనది. రైతు భరోసా కేంద్రం ద్వారా ఎరువులు మరియు ప్రత్యామ్నాయ పంటల క్రింద జొన్నలు రైతులకు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ షఫీ,గ్రామ వ్యవసాయ సహాయకులు నాగ సులోచన, ఆనంద్, హస్సైనయ్యా మరియు రైతులు పాల్గొన్నారు..

# జగన్ ప్లాన్ సక్సెస్ అయినట్టేనా.?

అన్ని సమస్యలు డైవర్ట్ అయ్యేలా చేశారని విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ వాటిని ఎవరు పట్టించుకోవడం లేదని, చంద్రబాబు అరెస్టు గురించే పార్టీలకు అతీతంగా చర్చించుకుంటున్నారని చెబుతున్నారు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైచేయి సాధించారని వైసీపీ కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు. జగన్ భలే దెబ్బ కొట్టారని లోలోపల సంబరపడిపోతున్నారు.

### వైజాగ్ నుంచే పాలన

త్వరలోనే విశాఖ నుంచి పాలన సాగించేందుకు జగన్మోహన్ రెడ్డి రెడీ అవుతున్నారు. కార్యాలయాలు ఇప్పటికే సిద్ధమయ్యాయి. ఈ దసరాకు జగన్ వైజాగ్ కు షిఫ్ట్ అవుతున్నారు. కీలకమైన విభాగాలన్నీ తరలించేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. అమరావతిలోనే ఏపీ రాజధానిని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళనలకు తెరతీసింది. అమరావతి అంశాన్ని ప్రధాన అజెండాగా మార్చుకుని 2024 ఎన్నికల్లో వైసీపీని దెబ్బ కొట్టాలనే వ్యూహాన్ని పన్నుతోంది. ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లు ఎనలిస్టులు చెబుతున్నారు. అమరావతి ప్రాంతంలో వైసీపీకి తిరుగులేకుండా చేసుకునేందుకు వేసిన ప్లాన్ లు అన్ని వర్క్ అవుట్ అవుతున్నట్టుగానే కనిపిస్తున్నాయి. టీడీపీ యంత్రాంగం మొత్తం చంద్రబాబు అరెస్టు పైనే చర్చించుకోవడంతో, జగన్ ప్రశాంతంగా తన పనులు చేసుకుంటున్నారు. ఫోకస్ అంతా ప్రజా సమస్యలపై ఉండా కేవలం చంద్రబాబుపైనే ఉండేలా వ్యూహాలు అమలు చేస్తున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు. స్కిల్ దెవలప్ మెంట్ కేసులో జైల్లో ఉన్న చంద్రబాబుపై అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, అంగళ్ళు కేసు, ఫైబర్ గ్రిడ్ కేసు అక్రమాల్లో లోకేశ్ పాత్ర ఉందంటూ సీఐడీ అధికారులు నోటీసులు ఇవ్వనున్నారు. దీంతో ఏపీ రాజకీయాలు మొత్తం చంద్రబాబు అరెస్టు చుట్టే తిరుగుతున్నాయి.

### పథకాల ప్రచారం పక్కన పెట్టిన టీడీపీ

2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న కసితో చాలా హామీలను టీడీపీ ఇచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు రెట్టింపు చేయబోతున్నామని ప్రకటించింది. వాటిని ఇంటింటికీ తీసుకెళ్లేందుకు చంద్రబాబు, లోకేష్ ఇతర లీడర్లు కాళ్లకు చక్రాలు కట్టుకొని తిరిగారు. వాటిపైన్ ఫోకస్ ఉండేలా చూసుకున్నారు. బాగానే వర్కౌట్ అవుతున్న టైంలో చంద్రబాబు అరెస్టు మొత్తం పరిస్థితిని మార్చేసింది. ఇప్పుడు ఆ మ్యానిఫెస్టో గురించి టీడీపీ లీడర్లు పట్టించుకోవడం మానేశారు. అంతా చంద్రబాబుకు మద్దతు అంటూ తిరుగుతున్నారు.

# ఆ రక్తంతో చరిత్ర రాస్తా

సభ ఏర్పాటు చేశారు. సభలో మట్లాడిన గవర్నర్.. సంచలన కామెంట్స్ చేశారు. తనపై పువ్వులు వేసే వారు ఉన్నారని, రాళ్లు వేసే వారు కూడా ఉన్నారని అన్నారు. అందరూ అందరికీ నచ్చాలని లేదని చెప్పారు. 'నాపై పువ్వులు వేసే వారు ఉన్నారు.. రాళ్లు వేసే వారు కూడా ఉన్నారు. నాపై రాళ్లు వేస్తే వాటితో భవంతి కడతా. నాపై పిన్స్ వేస్తే ఆ పిన్స్ గుచ్చుకుని వచ్చే రక్తంతో నా చరిత్ర బుక్ రాసుకుంటా. అందరూ అందరికీ నచ్చాలని లేదు. నాపై పువ్వులు వేసినా రాళ్లు వేసినా ఆహ్వానిస్తా.' అని తమిళిసై అన్నారు. అయితే మంచి పనులు చేయడానికి అధికారం ఉండాలని ఎలాంటి అవమానాలు పట్టించుకోనని ప్రజల కోసం పనిచేస్తానని చెప్పారు. లోక్‌సభ, శాసనసభలో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందటం ఆనందంగా ఉందని అన్నారు. గత 27 ఏళ్లుగా ఈ బిల్లు గురించి మాట్లాడుతున్నారు కానీ అమలు కాలేదని పేర్కొన్నారు. ఓ మహిళా రాష్ట్రపతి ఈ బిల్లుపై సంతకం చేయటం హర్షణీయమన్నారు. తాను ఒకప్పుడు తాను బీజేపీ నేతనని, ఇప్పుడు గవర్నర్ అని తమిళిసై పేర్కొన్నారు. రాజకీయాలపై ఇష్టంతోనే వైద్యవృత్తిని పక్కన పెట్టాల్సి వచ్చిందన్నారు. తాను గవర్నర్‌గా వచ్చినప్పుడు ఒక్క మహిళా మంత్రి కూడా లేరు. ఆ తర్వాత ఇద్దరు మహిళా మంత్రులు ప్రమాణస్వీకారం చేశారన్నారు. ప్రోటోకాల్ ఇచ్చినా ఇవ్వకున్నా పనిచేసుకుంటూ పోతానని గవర్నర్ తమిళిసై వెల్లడించారు.

# మోత మోగించిన టీడీపీ క్యాడర్

అమరావతి (ప్రశ్న న్యూస్) చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేశారని సీఎం జగన్ ను వినిపించేలా ఏడు గంటల నుంచి ఏడు గంటల ఐదు నిమిషాల వరకూ మోత మోగిద్దాం అనే కార్యక్రమాన్ని టీడీపీ క్యాడర్ విస్తృతంగా నిర్వహించింది. ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో టీడీపీ అభిమానులు తమకు నచ్చిన పద్దతిలో మోత మోగించారు. ఢిల్లీలో నారా లోకేష్ ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. రాజమహేంద్రవరంలో నారా బ్రాహ్మణి విజిల్ మోగించి, హైదరాబాద్ లో భువనేశ్వరి డ్రమ్ మోగించి తమ నిరసన తెలిపారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పార్టీ ప్రధాన కార్యాలయంలో మోత మోగించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల టీడీపీ వర్గాలు సంతోషం వ్యక్తం చేశాయి. ఐదు నిమిషాల పాటు ప్రజలు అంతా తమకు ఇష్టమైన పద్దతిలో శబ్దం చేసి నిరసన చేపట్టాలని మోత మోగిద్దాం పేరుతో ప్రచార కార్యక్రమానికి టీడీపీ పిలుపునిచ్చింది. టీడీపీ నేతలు విస్తృతంగా ప్రచారం చేశారు. ఒక్క రోజు ముందే ఈ కార్యక్రమం ప్రకటించినప్పటికీ ఒక్క రోజులోనే విస్తృత ప్రచారం చేసి దాదాపుగా అన్ని చోట్లా మంచి స్పందన వచ్చేలా చూసుకున్నారు. టీడీపీ నేతలు, టీడీపీ అభిమానులు, చంద్రబాబుకు మద్దతుగా ఉండేవారు ఎక్కడిక్కడ తమకు అనుకూలమైన పద్దతిలో నిరసనలు చేపట్టి సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు.

## మెరుగైన వైద్యం అందించడమే

# జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం...

**తుగ్గలి** గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సంపూర్ణంగా మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజలలోకి తీసుకొని వచ్చారని ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు.శనివారం మండలంలోని బొందిమడుగుల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక వైకాపా నాయకులు మునిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి లు పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, వైద్యసిబ్బంది ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ,గ్రామీణ,మారుమూల అనే ప్రాంతాల తేడాలేకుండా అందరికి సమానమైన వైద్యం అందించాలని,మారుమూల గ్రామాల్లోని మారుమూల గుడిసెలలోని వారికి సైతం వైద్య సిబ్బంది వైద్యసేవలు అందించే విందంగా ముఖ్యమంత్రి జగనన్న ఈ పథకాన్ని ప్రవేశపెట్టాడని ఆమె తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆమె తెలియజేశారు. ప్రజలకు మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు.కర్నూలు జనరల్ హాస్పిటల్ వైద్యులు వాసు,విశ్వభారతి హాస్పిటల్ వైద్యులు పవన్ కుమార్,ఆప్తలిక్ అసిస్టెంట్ హనుమంతు రెడ్డి,పగిడిరాయి వైద్యాధికారిని హరిత వైద్య సిబ్బంది ప్రజలకువైద్య పరీక్షలు చేసి,మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవి,డిప్యూటీ తహసిల్దార్ నిజాముద్దీన్,ఎంపీడీవో సావిత్రి, వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ టియండి హుస్సేన్,సింగిల్ విండో ప్రెసిడెంట్ అట్లా గోపాల్ రెడ్డి,పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి,మారేళ్ళ సుధాకర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,రాంకొండ సుధాకర్ రెడ్డి,రంగా రెడ్డి,ఎర్రగుడి రామచంద్రా రెడ్డి,తుగ్గలి మోహన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,రాతన మోహన్ రెడ్డి,గిరిగెట్ల విష్ణువర్ధన్ రెడ్డి,వైకాపా మండల కన్వీనర్ జిట్టా నాగేష్,మండల సచివాలయాల కన్వీనర్ శబాష్ పురం హనుమంతు,రాంపల్లి సర్పంచ్ మణింద్ర,మాజీ జడ్పీటిసి నారాయణ నాయక్,భీమా నాయక్,మండలానికి చెందిన పలువురు వైకాపా నాయకులు,కార్యకర్తలు మరియు సీఐ విజయ్ కుమార్ రెడ్డి,తుగ్గలి ఎస్సై మల్లికార్జున,జొన్నగిరి ఎస్సై రామాంజనేయులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 456 జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల నిర్వహణ

**- క్యాంపులను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశం**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన**

**కర్నూలు** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు..శనివారం స్థానిక కింగ్ మార్కెట్ దగ్గర ఉన్న వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 428, పట్టణ ప్రాంతాల్లో 28 వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.. ప్రతి మండలంలో, మునిసిపాలిటీలో రోజుకు ఒక క్యాంపు చొప్పున నిర్వహిస్తున్నామని తెలిపారు. మెడికల్ క్యాంప్ లో స్పెషలిస్టుల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు ..వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ లో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ వద్దకు ప్రజలు చాలా మంది వచ్చారని వచ్చిన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ కు సూచించారు. క్యాంపుల్లో రోగులకు నిర్వహిస్తున్న పరీక్షల గదులను, డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు కు సంబంధించిన పరీక్ష గదిని కలెక్టర్ తనిఖీ చేస్తూ సంబంధిత మెడికల్ ఆఫీసర్లు, సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. క్యాంపులను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు..శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన పోషక విలువలను తెలియజేసే న్యూట్రిషన్ కౌంటర్లో ఏర్పాటు చేసిన కూరగాయలను, ఆకుకూరల కౌంటర్లను, మిల్లెట్స్ తో తయారుచేసిన వంటకాల ప్రదర్శన కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం క్యాంపులోని మెడిసిన్ కౌంటర్లలో అవసరమైన మెడిసిన్స్ అన్ని వచ్చాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు, రోగులకు ఇబ్బంది లేకుండా ఎక్కడెక్కడ ఎవరు ఉన్నారు, పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తున్నారు అనే విషయాలు రోగులకు స్పష్టంగా తెలియజేస్తున్నారా లేదా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.రోగులు సంతృప్తి చెందేలా వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందికి సూచించారు..కార్యక్రమంలో నగర మేయర్ బి.వై.రామయ్య, కార్పొరేటర్లు, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భజన సంఘాల బరితెగింపు

అనుమానాస్పదంగా మారింది. ఖమ్మం నగరానికి నడిబొడ్డున ఉన్న ఓ భూ వివాదం విషయంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎండోమెంట్ సులోచన వైఖరి వివాదాస్పదంగా మారింది. ఇది రౌడీ మూకలకు అంది వచ్చిన వరంలా మారింది. ఖమ్మం నగర శివారులో శ్రీ శ్రీ సర్కిల్ వద్ద గల సర్వే నంబర్ 504లో మూడు ఎకరాల భూమి కన్నాలాల్ సింగ్ వారసులకు, ఎండోమెంట్‌కు మధ్య వివాదం నడుస్తుంది. ఈ భూమికి తూర్పున గల ప్రైవేట్ భూమి కలదు. అయితే ఎండోమెంట్ నీడన దాగిన ఓ రౌడీ ముఠా ఈ భూమని కాజేయాలను కుతంత్రాలు పన్నారు. వీళ్లకు నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా ఓ రింగు మాస్టర్ తోడయ్యాడు. వాస్తవానికి ఎండోమెంట్ తమ ఆధీనంలో ఉంది అని చెబుతున్న భూమికి, ఈ చెక్క భజన సంఘాలకు ఉన్న లింకు ఏంటో ఖమ్మం నగర ప్రజలకు అర్ధం కాని చిక్కు ప్రశ్న. ఈ వివాదంలో అదే సర్వే నంబర్‌లో ఉన్న ప్రైవేట్ వ్యక్తులు ఇబ్బంది పడుతున్నా చీమ కుట్టినట్టు కూడా లేదు సదరు ఎండోమెంట్ అధికారులకు. ఎందుకంటే దీన్ని రౌడీ మూకలకు అప్పజెప్పి తమ షేర్ తాము దక్కించుకునే ఎత్తుగడలో ఉంది అసిస్టెంట్ కమిషనర్. జరిగిన తంతు చూస్తే ఈ విషయం వాస్తవం అని రుజువు అవుతుంది.

### సమాచార హక్కు చట్టాన్ని సమాధి చేసిన అసిస్టెంట్ కమిషనర్..

పై వివాదంలో ఉన్న భూమి ఎండోమెంట్‌కు ఎలా సంక్రమించిందో సమాచారం ఇవ్వమని జర్నలిస్టులు, ప్రజా సంఘాల వారు ఎన్ని దరఖాస్తులు పెట్టినా బుట్టదాఖలు చేయడం ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సులోచనకు అలవాటుగా, ఆనవాయితీగా మారింది. సాక్ష్యాత్తూ పట్టాదారు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసి రెండు నెలలు దాటి, రెండు చెప్పుల జోళ్లు అరిగేలా తిరిగినా సమాచారం నేటికీ ఇవ్వలేదు. ఒక్క పట్టాదారుకే కాదు, ఈ కార్యాలయంలో సమాచారం పొందటం అంటే ఎండమావుల్లో ఎండ్రకాయలు పట్టడమే.

### డార్మెంటరీ డార్కు రూంలో ఆక్షన్.. రౌడీలు చెప్పినట్టు యాక్షన్..

ఎండొమెంట్ తమదిగా చెప్పుకుంటున్న భూమికి ఈ మధ్య వేలంపాట నిర్వహించినట్లు, ఫలానా చౌక భేరానికి దాన్ని కేటాయించినట్టు పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ విషయమై ఎండొమెంట్ అసిస్టెంట్ కమిషనర్‌ను విలేకరులు సంప్రదించగా, వేలం వేసిన మాట వాస్తవమే అన్నారు. అయితే వేలం పాటకు సంబంధించి పబ్లిక్ నోటీస్ ఎక్కడ ప్రచురించారు, ఎక్కడ అంటించారు అన్న ప్రశ్నకు సమాధానం లేదు. అప్పటికే ఆ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టిన చెక్క భజన బృందానికి చెందిన ఓ వ్యక్తికి వేలంలో ఈ భూమి కేటాయించినట్టు పత్రికా ప్రకటన ఇవ్వడం వెనుక భారీగానే ముడుపులు చేతులు మారినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ వేలానికి సంబంధించిన సమాచారం ఇవ్వమని సమాచార హక్కు చట్టం కింద ఇచ్చిన దరఖాస్తును యధావిధిగా బుట్టదాఖలు చేయడంలో అసిస్టెంట్ కమిషనర్ ఆరితేరారు.

### రౌడీ మూకల హల్చల్..

ఎండోమెంట్ వివాదంలో ఉన్నదని ప్రచారంలో ఉన్న భూమి పక్కన భూమిని తేల్చి ఇచ్చేందుకు పట్టాదారు సర్వే కొరకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ భూమి పక్కన ఉన్న ప్రైవేట్ వ్యక్తులకు ఏడీ సర్వేయర్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు అందుకున్న వెంకటరమణ కుటుంబ సభ్యులు తమ భూమి వద్దకు చేరుకున్నారు. ఎండోమెంట్ బోర్డు నీడన జోగుతున్న ప్రైవేట్ ముఠా రంగంలోకి దిగి పక్కన ఉన్న భూమి యజమాని ఆనంచిన్ని వెంకట రమణ భర్త సీనియర్ జర్నలిస్టు వెంకట రమణపై విచక్షణా రహితంగా దాడి చేసింది. ఫోన్ లాక్కొని కిడ్నాప్ చేసి, బలవంతంగా సంతకాలు పెట్టించుకునేందుకు ప్రయత్నించారు. అక్కడ ఉన్న వ్యక్తులు 100 కి డయల్ చేయగా పోలీసులు వచ్చి వెంకటరమణ కుటుంబ సభ్యులను కాపాడారు.

### అసిస్టెంట్ కమిషనర్ అబద్దాల ప్రకటనలు..

నెత్తుటి ఏరులు పారేలా నటనలు అడ్డంగా దొరికి పోయిన అసిస్టెంట్ కమిషనర్ గతంలో ఇదే స్థల వివాదం పత్రికల్లో రావడంతో తనను కలిసిన పాత్రికేయులతో ఈ అసిస్టెంట్ కమిషనర్ తాము ఎండోమెంట్ బోర్డు సర్వేయర్‌కు ల్యాండ్ సర్వే కోసం దరఖాస్తు పెట్టామని, సిబ్బంది కొరత వల్ల సర్వేకు సమయం పడుతుందని, త్వరలోనే రెక్వెస్ట్ చేసి సర్వే చేయించి అద్దులు నిర్ణయించి వేలం పాట పాడిన వ్యక్తికి స్థలం కేటాయి స్తామని మీడియాతో స్పష్టంగా వివరించింది. భజన సంఘాలకు ఆ భూమితో సంబంధం లేదని తేల్చి చెప్పింది. కాగా పట్టాదారు సర్వేకోసం దరఖాస్తు చేయగా సర్వే జరిపే రోజు యుద్ధ ప్రాతిం దికన ఆ సర్వేని తాము వ్యతిరేకిస్తున్నామని, సర్వేని నిలిపివే యమని అధికారికంగా ఆర్సీ నం. డీ/2587/2023. ద్వారా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ కి లేఖ పంపారు. ఈ లేఖలోనే భజన సంఘాల చేతుల్లో బొమ్మగా మారిందన్న విషయం తేట తెల్లం అవుతోంది.

### అసిస్టెంట్ కమిషనర్‌కు అవగాహన లేదా.? లేదా కళ్యాణం కళ్లెంతో కళ్లు మూసుకుందా.?

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కి అసిస్టెంట్ కమిషనర్ ఇచ్చిన లేఖలో ఎండోమెంట్ కు సంబందం లేని కేసులను ఉదహరించడంతో ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కైన విషయం తేటతెల్ల అయింది. అసిస్టెంట్ కమిషనర్ ఇచ్చిన లేఖలో ఓ.ఎస్ నం. 1688/2023 కేసు వెంకటరమణ వర్సెస్ మందడపు సాయి మనోహర్ మధ్య భూ వివాదం. ఇందులో తమని పార్టీలుగా చేర్చమని భూమికి సంబంధం లేని భజన సంఘం వేసిన పిటీషన్ పై కోర్టు నిర్ణయం పెండిరగ్‌లో ఉంది. తన లేఖలో పేర్కొన్న మరో కేసు ఓ.ఎస్ నం. 595/2023. బండి ధర్మాసింగ్‌కు భజన సంఘానికి చెందిన వ్యక్తిగా చెప్పుకుంటున్న వాకదాని రామనారాయణకు మధ్య వివాదం. ఈ వివాదానికి ఎండోమెంట్ బోర్డుకు ఏం సంబంధం అనేది అసిస్టెంట్ కమిషనర్ సులోచన ఆలోచించి అవగాహనతో చెప్పాలి. అసలు ఈ లేఖ అసిస్టెంట్ కమిషనర్ రాసారా లేక చెక్క భజన సంఘానికి భజన చేస్తూ కళ్లెం వేసిన వాళ్లు రాసిచ్చిన లెటర్ పై ఆర్.సీ నంబర్ వేసి సంతకం పెట్టారా అనే అనుమానం రాక మానదు. ఎందుకంటే ఈ ఓ.ఎస్ నంబర్లకు సంబంధించిన సమాచారం ఎండోమెంట్‌కు చేరే అవకాశమే లేదు. వారు పార్టీ కాని కేసుల వివరాలు, వారికి నోటీలు వెళ్లని వివరాలు వారికి తెలిసే అవకాశమే లేదు. అంటే దీన్ని బట్టి భజన సంఘం వేస్తున్న తాళానికి అసిస్టెంట్ కమిషనర్ ఆడుతుందనేది బహిరంగ రహస్యం.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న అసిస్టెంట్ కమిషనర్

ఎండోమెంట్ గూటిలో కూర్చొని సామాన్య ప్రజల భూ సమస్యల పై నిమ్మకు నీళ్లు చల్లినట్టు వ్యవహరిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ సులోచన ఈ భూమి విషయంలో అతిగా స్పందించడం వెనుక అంతరార్ధం ఏమిటనేది అక్షర జ్ఞానం లేని వాళ్లు కూడా అర్ధం చేసుకోగలరు. అటు ట్రిబ్యునల్ కేసుల్లో, సివిల్ కేసుల్లో నలుగుతుందనే విషయాన్ని తానే చట్ట బద్దంగా ఒప్పుకున్న కమిషనర్, తమకు అనుకూలంగా తీర్పు రాక ముందే ఎలా వేలం పాట నిర్వహిచారనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. కనీసం పట్టాదారులు ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందనే కనీస విచక్షణ లేకుండా వ్యవహరించడం వివాదాలకు ఆజ్యం పోసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం అవుతుంది.

### చిక్కరు దొరకరు, ఫోన్ ఎత్తరు

ప్రజలకు అందుబాటులో ఉంది సమస్యలు పరిష్కరించాల్సిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫీసులో అందుబాటులో ఉన్న దాఖలాలు లేవు. నెలలో కనీసం రెండు సార్లు కూడా కార్యాలయంలో కుర్చుగా ఉన్న సందర్భాలు అరుదు. మేడం ఎక్కడా అంటే టూర్‌లో ఉన్నారని టక్కున సమాధానం చెప్పడం సిబ్బందికి అలవాటుగా మారింది. ఏ టూర్ అంటే మాత్రం అలా చెప్పకూడదు సార్ అనడం కూడా ఆనవాయితీగా మారింది. ఇప్పటికైన అసిస్టెంట్ కమిషనర్ తన వైఖరిని మార్చుకోకుంటే రానున్న రోజుల్లో గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదు. బాధితులంతా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి తమ గోడు వెళ్లబుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారు.

# రూ. 4 కోట్ల ప్రభుత్వ భూమి

# మళ్లీ కబ్జా

- నిజాంపేట్ సర్వే నెం. 96లో ఆగని కబ్జాల పర్వం - 2020 మేలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు-నోటీసు బోర్డు ఏర్పాటు
- ఇప్పుడు అదే స్థలం పక్కన 300 గజాల కబ్జా-భవన నిర్మాణం.? - ఇంత జరుగుతున్నా పట్టించుకోని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు
- వత్తాసు పలుకుతున్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు - గతంలో ప్రభుత్వ భూమి ప్రస్తుతం ప్రైవేట్ భూమి ఎలా అవుతుంది.?
- ప్రభుత్వ భూమి కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలి: బిజెపి డిమాండ్






కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ సర్వేనెంబర్ 96 నందు ప్రభుత్వ భూమి 24 గంటలు ఉండగా గతంలో ఈ ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలపై బీజేపీ ఫిర్యాదు చేయగా అప్పటి ఎమ్మార్వో నిర్మల కబ్జాకు పాల్పడిన ఓ టిఆర్ఎస్ నాయకుడికి నోటీసులు ఇచ్చి అనంతరం కూల్చివేతలు చేపట్టి ప్రభుత్వ భూమి సూచిక బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ గత నెల రోజులుగా ఈ ప్రభుత్వ భూములు మళ్లీ ఆక్రమించుకొని, చుట్టూ సిమెంట్ ప్రహరీ గోడ నిర్మించుకోవడమే కాకుండా మున్సిపల్ అనుమతులు లేకుండానే నిర్మాణ పనులు కూడా జరుగుతున్న వ్యవహారాన్ని శుక్రవారం బిజెపి నాయకులు పరిశీలించి, పత్రిక విలేకరులతో మాట్లాడుతూ 96లో ప్రభుత్వ భూమి అని సూచించే బోర్డును సదరు కబ్జాదారులు తొలగించి, ఈ స్థలంతో పాటు అదనంగా మరో రెండు వందల గజాలు ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని దర్జాగా కాంపౌండ్ వాల్ నిర్మాణం, భవన నిర్మాణాలు చేపడుతున్నారని, ఇంత జరుగుతుంటే మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వ భూమి అనే నోటీసులు ఇచ్చి కూల్చివేసినా ప్రస్తుతం నిర్మాణం ఏ విధంగా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. అదేవిధంగా గతంలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ స్థలం ఆక్రమణ, అక్రమ నిర్మాణం పై బిజెపి పోరాడగా అదే అధికార పార్టీ నాయకులు, అధికారుల సహకారంతో రెండు సంవత్సరాల తర్వాత ప్రభుత్వ భూమి ఏ విధంగా ప్రైవేట్ పరమౌతుందని, ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేశారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వ భూమి విలువ నాలుగు కోట్లు పైన దర్జాగా కబ్జా చేసుకుని నిర్మాణం జరుగుతున్న దానిపై తక్షణమే చర్యలు తీసుకొని, కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. లేనియెడల స్థానిక ప్రజలతో కలిసి ప్రభుత్వ భూమిని కాపాడేందుకు పెద్ద ఎత్తున కార్యచరణ ఉంటుందని నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షులు సాయి కృష్ణారెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షులు అశోక్ నాయక్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు- బాచుపల్లి తహాశీల్దార్ పూల్‌సింగ్ నాయక్

నిజాంపేట్ సర్వేనెంబర్ 96లో గల ప్రభుత్వ భూమి కబ్జా విషయమై ప్రజాప్రశ్న దినపత్రిక ప్రతినిధి స్థానిక తహాశీల్దార్ పూల్‌సింగ్ నాయక్‌ను వివరణ కోరగా ఈ ఆక్రమణ, అక్రమ నిర్మాణాల విషయం తన దృష్టికి వచ్చిందని, పరిశీలించి, ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైతే తప్పకుండా కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, స్థలాన్ని ప్రభుత్వ స్వాధీనం చేస్తామని తెలిపారు. బాచుపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ భూములలో ఎవరైనా కబ్జాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదని, కఠిన చర్యలు తప్పవని తహాశీల్దార్ పూల్‌సింగ్ నాయక్ మరోసారి హెచ్చరించారు.

# తెలుగువారికి రాముడైనా.. కృష్ణుడైనా ఎన్టీఆరే

- లక్కారంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి
- తారక రామారావు పేరులోనే పవర్ ఉందని వ్యాఖ్య
- ఎన్టీఆర్ శిష్యుడిగా కేసీఆర్ తెలంగాణ అస్తిత్వాన్ని చాటి చెప్పారని పొగడ్తలు

ఖమ్మం (ప్రశ్న న్యూస్) తారక రామారావు పేరులోనే పవర్ ఉందని ఐటీ మంత్రి కేటీఆర్ అన్నారు. తనకు తారక రామారావు పేరు ఉండటం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఖమ్మంలోని లకారం ట్యాంక్ బండ్‌పై రూ.1.37 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ పార్క్, విగ్రహాన్ని కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన కేటీఆర్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఎంతో ఆప్తుడు విశ్వ విఖ్యాత నందమూరి తారక రామారావుని కొనియాడారు. ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం తనకు రావటం తన అదృష్టమన్నారు. ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని.. రాముడు ఎలా ఉంటాడో తెలియదు కృష్ణుడు ఎలా ఉంటాడో తెలియదు మాకు రాముడైనా, కృష్ణుడైనా ఆయనే అని అన్నారు. భారత దేశంలో తెలుగు వారంటూ ఉన్నారని గుర్తించేలా చేసింది ఎన్టీఆరేనని చరిత్రలో మహనీయుల స్థానం ఎప్పటికీ చిరస్మరణీయంగా ఉంటుందన్నారు. ఎన్టీఆర్ శిష్యుడిగా కేసీఆర్ తెలంగాణ అస్తిత్వాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పారని కేటీఆర్ అన్నారు. దక్షిణ భారత దేశంలో అన్న ఎన్టీఆర్ సహా ఇప్పటివరకూ హ్యాట్రిక్ ఎవరూ కొట్టలేదని అది సీఎం కేసీఆర్‌కు త్వరలో సాధ్యమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**- కాంగ్రెస్ 420 పార్టీ**

వైరా నియోజకవర్గాల్లో డబ్బులు ఇచ్చి ఓటర్లను కొనే ప్రయత్నాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే 420 పార్టీ అని ఆక్షేపించారు. ఎన్నికల్లో ఖర్చు చేసేందుకు వందల కోట్లు కర్ణాటక నుంచి తరలిస్తున్నారని ఆరోపించారు. ఆ పార్టీకే గ్యారెంటీ లేదని... ప్రజలకు ఏం గ్యారంటీ ఇస్తారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రెండు వందల పింఛన్ నుంచి రూ. 2000 ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే అని అన్నారు. పార్టీల్లో అవకాశం రాకపోతే పార్టీలు మార్చే నాయకులు మనకు వద్దని చెప్పారు.

**-రాములన్నను గుండెల్లో పెట్టుకుంటా**

వైరా ఎమ్మెల్యే రాములు నాయక్‌కు బీఆర్ఎస్ పార్టీ కొన్ని కారణాల వల్ల టికెట్ కేటాయించకపోయినప్పటికీ ఆయన పార్టీకి కట్టుబడి పని చేస్తున్నారని కేటీఆర్ ప్రశంసించారు. వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో గోద్రెజ్ కంపెనీ ఆధ్వర్యంలో సుమారు రూ.250 కోట్ల రూపాయలతో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం శనివారం మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన కేటీఆర్ ఎమ్మెల్యే రాములు నాయక్ మానవతావాది అన్నారు.



తనకు టికెట్టు పదవులు ఏవీ శాశ్వతం కాదని, గిరిజనులకు ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్ అమలు చేయటం చారిత్రాత్మకమని రాములు నాయక్ పలుసార్లు చెప్పినట్లు కేటీఆర్ గుర్తుచేశారు. రాములన్నను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం కేటీఆర్ హామీ ఇచ్చారు. కాగా, ఇక్కడ మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు టికెట్ కన్ఫార్మ్ చేసిన సంగతి తెలిసిందే.

# డెడ్‌లైన్ ముగిసినా కాంగ్రెస్ నుంచి లేని సమాచారం

**- ఇక షర్మిల ఇక ఒంటరి పోటీనే**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విలీనంపై ఎటూ తేలడం లేదు. సెప్టెంబర్ 30 కల్లా క్లారిటీ వస్తుందని షర్మిల ఆశాభావంతో ఉన్నారు. కానీ కాంగ్రెస్ నుంచి ఎటువంటి సానుకూల సంకేతాలు రాలేదు. దీంతో ఒంటరి పోరుకు సిద్ధమయ్యే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణలో తన రాజకీయ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలనే ఉద్దేశంతో వైఎస్సార్‌టీపీని ఏర్పాటు చేసిన షర్మిల పార్టీని బలోపేతం చేయాలని పాదయాత్ర కూడా నిర్వహించి గట్టిగానే ప్రయత్నించారు. కానీ పెద్దగా బజ్ రాకపోడంతో తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకు సిద్ధమైపోయారు. వైఎస్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్న డీకే శివకుమార్ ద్వారా కాంగ్రెస్ హైకమాండ్ కు ప్రతిపాదనపెట్టారు.

**- షర్మిల పార్టీ విలీనంపై ఎటూ చెప్పని కాంగ్రెస్**

రెండు మూడు సార్లు ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో చర్చలు కూడా జరిపారు. కానీ విలీనం దిశగా ఇప్పటివరకు ఎలాంటి అడుగూ పడలేదు. షర్మిల వల్ల తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆమె చేరిక వల్ల బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ సెంటిమెంట్‌ను మరోసారి రెచ్చగొట్టే అవకాశం ఉందని అందుకే చేర్చుకోవద్దని హైకమాండ్‌కు తేల్చిచెప్పేశారు. చివరికి కాంగ్రెస్ హైకమాండ్ షర్మిలకు అటు ఓకే కానీ, ఇటు నో అని కానీ చెప్పలేదు. అలా నాన్చడంతో షర్మిల తదుపరి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నదానిపై నిర్ణయం తీసుకోలేకపోయారు. కాంగ్రెస్‌కు సెప్టెంబర్ 30 వరకూ గడువిచ్చినా స్పష్టత లేదు.

**- ఒంటరి పోటీకి ఏర్పాట్లు చేసుకుంటున్న షర్మిల**

కాంగ్రెస్ పార్టీతో విలీనం లేదని తేలిపోవడంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికలు పార్టీని సన్నద్ధం చేయాలని భావిస్తున్నారు. గతంలో వైఎస్ఆర్టీపీలో పని చేసి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో పని చేసిన నాయకులను ఏకం చేసే పనిలో పడ్డారు. రాబోయే తెలంగాణ ఎన్నికల్లో 119 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేయాలని షర్మిల భావిస్తున్నారు. కొన్ని నెలలుగా పార్టీలో ఎలాంటి కార్యక్రమాలు జరగకపోవడంతో చాలా మంది నాయకులు సైలెంట్‌గా ఉన్నారు. ఏపూరి సోమన్న లాంటి వాళ్లు బయటకు వెళ్లిపోయారు. ఇప్పుడు మరో కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్లాలని.. తానే స్వయంగా ఒకటి రెండు చోట్ల నుంచి బరిలోకి దిగాలని భావిస్తున్నారు. పాలేరు, ఎల్బీనగర్ నుంచి పోటీ చేస్తే ఎలా ఉంటుందని కూడా ఆలోచిస్తున్నారు.

**- మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సిన పరిస్థితి**

పార్టీ స్థాపించిన తర్వాత చేసిన సుదీర్ఘ పాదయాత్ర క్రెడిట్ అంతా విలీనం పేరుతో చేసిన రాజకీయంతో తుడిచిపెట్టుకొని పోయిందని పార్టీలో చర్చ జరుగుతున్నది. పైగా కాస్తో కూస్తో జనాల్లో తెలిసిన నాయకులు పార్టీని వీడి తమ దారి తాము చూసుకున్నారు. ఇప్పుడు షర్మిల పార్టీని మళ్లీ మొదటి నుంచి నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు బృందం షర్మిలను సంప్రదిచిందని రెండు, మూడు రోజుల్లో షర్మిల ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉందని వైఎస్ఆర్‌టీపీకి చెందిన కొన్ని వర్గాలు చెబుతున్నాయి.

# కాంగ్రెస్ 6 గ్యారెంటీలతో కేసీఆర్ కు చలి జ్వరం, కేటీఆర్ కి మతి తప్పింది

**- 'స్కాం'గ్రెస్ అంటూ కేటీఆర్ విమర్శలు**

**- మీరా కాంగ్రెస్ గురించి మాట్లాడేది అంటూ రేవంత్ ఆగ్రహం**

**- మీ కల్వకుంట్ల 'స్కామిలీ' గురించి చెప్పు అంటూ వ్యంగ్యం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ప్రధాన పార్టీల మధ్య ఆరోపణలు, విమర్శల పర్వం కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇచ్చిన 6 గ్యారంటీలు చూసి సీఎం కేసీఆర్ కు చలి జ్వరం పట్టుకుందని, ఆయన కొడుకు మంత్రి కేటీఆర్ అయితే మతి తప్పి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ రేంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఎన్నికలకు నిధుల కోసం కర్ణాటకలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ట్యాక్స్ వసూలు చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలతో తెలంగాణలో అధికారంలోకి వస్తుందని, కానీ తాము ఇచ్చిన గ్యారంటీలు చూసి కేసీఆర్ చలి జ్వరం తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి కేటీఆర్ మతి తప్పిన మాటలు మాట్లాడుతున్నారంటూ చురకలు అంటించారు. బీఆర్ఎస్ పాలన నిండా అవినీతిలో మునిగి, నిద్రలో కూడా కమీషన్ల గురించే కలవరించే మీరా కాంగ్రెస్ గురించి మాట్లాడేది? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పక్క రాష్ట్రం (కాంగ్రెస్)పై నీ గాలి మాటలను కాసేపు పక్కనబెట్టి, తెలంగాణలో మీ కల్వకుంట్ల స్కామిలి గురించి చెప్పు అని కేటీఆర్ కు కౌంటర్ ఇస్తూ రేవంత్ రెడ్డి ట్విట్టర్ (ఎక్స్)లో పోస్ట్ చేశారు. దళిత బంధులో 30 శాతం కమీషన్లు దండుకుంటున్నమని స్వయంగా కేసీఆర్ ఒప్పుకున్న సంగతి గురించి చెప్పు. లిక్కర్ స్కామ్ లో మీ చెల్లి రూ.300 కోట్లు వెనకేసిందని దేశమంతా చెప్పుకుంటున్న మాటల గురించి చెప్పు భూములు, లిక్కర్ అమ్మితే తప్ప తెలంగాణలో పాలన నడుస్తలేదని కాగ్ కడిగేసిన విషయం గురించి చెప్పు అంటూ ఘాటుగా స్పందించారు రేవంత్. తెలంగాణలో ఎన్ని ప్రభుత్వ భూములను అమ్ముకున్నరో. ఎన్నిఎకరాలను మీ రియల్ ఎస్టేట్ మాఫియాకు కట్టబెట్టిండ్రో. ఎంత మంది మీ బినామీ బిల్డర్లతో హైదరాబాద్ మాఫియా సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నరో అన్నారు. ఎన్ని లక్షల చ. అడుగుల స్థలాలు మీ మాఫియా కబంధ హస్తాల్లో చిక్కుకున్నయో.. అన్నీ లెక్కలతో సహా తేలుస్తాం. కాంగ్రెస్ దూకుడును అడ్డుకోవడం నీ వల్ల కాదు.. నీ అయ్య వల్ల కూడా కాదు అని రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.

## నోముల ప్రకాష్ రావు గౌడ్ రాకతో

# కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

**- కాంగ్రెస్ లోకి వలసలు పరంపర - పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహం - కాంగ్రెస్ కార్యకర్తలలో ధైర్యం**





**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం రాబోతోంది. సికింద్రాబాద్ నియోజకవర్గంలో నోముల ప్రకాష్ గౌడ్ రాకతో పార్టీ శ్రేణుల్లో, అభిమానుల్లోఆనందోత్సాహం మొదలైంది. తెలంగాణ రాజకీయాలు సస్పెన్స్ సినిమాలను తలపిస్తున్నాయి. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి నానాటికీ దయనీయంగా మారిందే తప్ప ఏనాడూ మళ్ళీ పుంజుకోలేదు. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పార్టీ పరిస్థితి క్రమంగా మెరుగవుతోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నేతలు బొట్టు పెట్టి పిలుస్తున్నా ఆ పార్టీలో చేరేందుకు ఎవరు ఆసక్తి చూపని నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. నోముల ప్రకాష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినవిషయం తెలిసిందే. నోముల ప్రకాష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నప్పటి నుంచి సికింద్రాబాద్ నియోజకవర్గ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నోముల ప్రకాష్ గౌడ్ ఆయన అనుచరులను మాజీ నేతలను మళ్లీ హస్తం గూటికి చేర్చుకునేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఇన్నాళ్లు ఒక లెక్క, ఇకపై మరో లెక్క అన్నట్లుగా నోముల ప్రకాష్ గౌడ్ మార్క్ రాజకీయం సాగుతోంది. ప్రకాష్ గౌడ్ రాకతో సికింద్రాబాద్ కాంగ్రెస్ లో మళ్లీ పూర్వవైభవం వస్తోంది. కార్యకర్తలో కొత్త జోష్ వచ్చింది. ఇన్నాళ్లు మౌనంగా ఉన్న క్యాడర్ కు ప్రకాష్ గౌడ్ బూస్టప్ ఇచ్చారు. మరో కొద్ది రోజులు కష్టపడితే చాలు మరో 15 సంవత్సరాలుమనమే అధికారంలో ఉంటామంటూ కార్యకర్తల్లో భరోసా ఇస్తున్నారు. బిఆర్ఎస్ కుటుంబ పాలనతో రాష్ట్ర ప్రజలు, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కుటుంబ పాలనలో నియోజకవర్గ ప్రజలు విసుకుపోయారని భవిష్యత్తు తరాలకు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని భవిష్యత్తు తరాలు బాగుండాలి అంటే కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందని ఆలోచించి నోముల ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ పార్టీలో కుటుంబ పాలన ఒకపక్క బ్లాక్మెయిల్ అవినీతి రాజకీయాలు మరోపక్క అవినీతి కమిషన్లు ఇవ్వని వారిపై పొమ్మనకుండా పొగ పెట్టి ఆపార్టీ నైజం అని దుమ్మెత్తి పోశారు. కాంగ్రెస్ పార్టీలో ఒక్క క్రమశిక్షణ గల నాయకుడిగా ఎదుగుతూ సైనికుడిలా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ ఏ పదవిని అప్పగించిన బాధ్యతగా నిర్వహిస్తారని పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీకి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పూర్వ వైభవానికి నాందిపలకాలని ఉద్దేశంతోనూ భారీ ప్రణాళికలు రూపొందించి ప్రతిరోజు 18 గంటలు శ్రమిస్తున్నారు నోముల. తన అనుచరులు అభిమానులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి చిత్తశుద్ధితో పని చేసి కాంగ్రెస్ పెద్దలు సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , తెలంగాణ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అంజన్ కుమార్ యాదవ్ ఆశీస్సులతో ఆయన ముందుకు వెళ్లాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. డివిజన్ ల పరిధిలో చేపట్టిన పాదయాత్రతో కార్యకర్తలు, ప్రజలలో జోష్ మొదలైంది. అభిమానులు పార్టీ కార్యకర్తలు నాయకులు తండోపతండాలుగా కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పుకొని నోముల జిందాబాద్, నోముల జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తున్నారు. దీంతో కాంగ్రెస్ గ్రాఫ్ క్రమంగా పెరగడం మొదలైంది. ఏది ఏమైనా నోముల ప్రకాష్ గౌడ్ రాకతో సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మళ్లీ జీవం పోసుకుందని రాబోయే ఎలక్షన్లలో గెలుపు తథ్యమని కార్యకర్తలు, నాయకులు భరోసాతో ముందుకు వెళ్తున్నారు.

## అధికారులను ప్రశ్నిస్తే ఎస్టీ, ఎస్సీ కేసులు

# పెడతామని బెదిరింపులు

- విధులు గాలికొదిలి రాజకీయాలు చేస్తున్న మల్కాజిగిరి మున్సిపల్ అధికారులు
- ఇంజనీరింగ్ విభాగంలో అవినీతి అక్రమాల ధ్యేయంగా డ్యూటీ చేస్తున్న అధికారులు
- 20 సంవత్సరాలుగా కాలనీ అంతర్గత రోడ్లకు దిక్కుమొక్కు లేని వైనం
- మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి సాంకేతమా.? అద్వాన స్థితికి నిదర్శనమా.?
- నిధులు మంజూరైన ఎమ్మెల్యే మైనంపల్లి ఖర్చు చేయలేదని ఆరోపించిన మంత్రి మల్లారెడ్డి




**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం లో పాలన హస్తవ్యస్తంగా మారింది. జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ అధికారులు తమ విధులు వదిలేసి రాజకీయాలు చేస్తున్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి దాదాపు 1500 కోట్లు నిధులు మంజూరు అయినాయని ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పలుమార్లు చెప్పారు. సర్కిల్ పరిధిలో ఒక్కొక్క కాలనీలో దాదాపు 20 సంవత్సరాల క్రితం వేసిన బీటీ రోడ్లు ప్రస్తుతం శిథిలమై గుంతల మయమై అత్యంత అద్వాన్నంగా ఉన్న ఇప్పటివరకు కొత్త రోడ్లు వేయాలని అధికారులకు సోయిలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయిన రోడ్డు నిధులు మంజూరై, టెండర్లు పూర్తి ఐనా రోడ్డు వేయకుండా జిహెచ్ఎంసి లో కొందరు అధికారులు రాజకీయాలు చేస్తున్నారు తప్ప డ్యూటీ చేయడం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు కాలనీ పరిసర కాలనీల్లో కోన్ని రోడ్లు వేసి ఈ కాలనీ రోడ్డు మాత్రం అసలు వేయడం లేదని ఈ కాలనీ పై ఎందుకు ఇంత కక్ష అధికారులకు కార్పొరేటర్ కు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం చాలా నిధులు ఉన్నాయని వాటిని ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఖర్చు చేయలేదని మంత్రి మల్లారెడ్డి ఆరోపించారు ఈ పరిస్థితి చూస్తే నిజమే అనిపిస్తుంది కదా. అదే కాలనీ గుండా వెళ్ళే నాలా విషయంలో కూడా అదే అధికారులు రాజకీయాలు చేస్తున్నారు. నాలా రక్షణ గోడ ఎత్తు పెంపు నిధులు మంజూరై టెండర్లు పూర్తి ఐనా పనులు చేయకపోవడం మల్కాజ్గిరి సర్కిల్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం గా ఉందన్నారు. సర్కిల్ పరిధిలో కొందరు ఇంజనీరింగ్ అధికారులు సంవత్సరాల కొద్ది బదిలీ లేకుండా పాతుకు పోయి అవినీతి అక్రమాలు ధ్యేయంగా డ్యూటీ చేస్తున్నారని ఇందుకు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు వాళ్లకు అండగా నిలిచారన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై ఎస్సీ ఎస్టీ కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. మల్కాజ్గిరి సర్కిల్ అధికారులు రాజకీయాలు చేయడం చూసి ప్రజలు విస్తుపోవడం మినహా ఏమి చేయలేకున్నారు.

# లక్కుతో లడ్డు కొట్టిన సాయి

- **రూ.10కె 25 కిలోల లడ్డు**
- **ప్రసాదంలా అందరికీ పంపిణీ**



తార్నాక (ప్రశ్న న్యూస్) మెట్టుగూడ లోని శ్రీ సీతారామ భజన మందిర్ 77వ సంవత్సరం నిర్వహించిన గణేష్ మహోత్సవాలలో భాగంగా లక్కీ డీప్ ద్వారా గణపయ్య లడ్డును సాయి టిఫిన్ సెంటర్ క్యాటరింగ్ అధినేత సాయి దక్కించుకున్నారు. ఎంతోమంది ఈ లక్కీ డీప్ లో పాల్గొనగా సాయిని అదృష్టం వరించిందని కేవలం రూ. 10 తో గణేశుని లడ్డు పొందడం అదృష్టం అన్నారు. గణేష్ ని కృప తనపై ఉందని అందుకోసమే లడ్డు తనకు దక్కిందని ఈ లడ్డుని అందరికీ ప్రసాదంలా పంచి అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

## కలెక్టర్‌ను కలవకుండా

# అడ్డుపడుతున్న సీసీ



- కలెక్టర్ అపాయింట్మెంట్ కోసం గంటల తరబడి వేచివున్న సీనియర్ జర్నలిస్టులు
- కలెక్టర్ కార్యాలయం మీడియాను ఆగౌరవ పరచడం సరి అయింది కాదు.
- డ్యూటీ పక్కనబెట్టి రాజకీయాలు చేస్తున్న కలెక్టర్ సిసి
- జర్నలిస్టులు అంటే నిజాంబాద్ జిల్లా కలెక్టర్ కు చులక నా.?
- జర్నలిస్టులకే సమయం ఇవ్వలేని కలెక్టర్ ప్రజల సమస్యలపై అసలు స్పందిస్తారా.?




**నిజాంబాద్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లాలోని అక్రిడిటేషన్ కమిటీ లో భారీగా అవకతవకలు జరిగిన విషయం విదితమే. ఇదే విషయంపై కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడానికి, తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. ఇది గమనించిన డి పి ఆర్ ఓ. సిబ్బంది అక్కడికి వచ్చి సీసీ ని ఒత్తిడి చేసి, జర్నలిస్టులు కలెక్టర్ కు కలువకుండా, ఆదేశాలు జారీ చేయడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. మీడియాను అగౌరవ పరిచే సీసీ వైఖరి మాత్రం సరైంది కాదని టీజేఎస్ఎస్. నిజామాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ డి. ఎల్. యన్. చారి. విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

కలెక్టర్ జర్నలిస్టులకె సమయం ఇవ్వకుంటే ఇక ప్రజలకు ఏమి ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. చట్టసభల్లో మీడియాకు గ్యాలరీ ఉంటుందని, పరిపాలన కేంద్రంలో ఫోర్త్ ఏస్టేట్ గా పిలవబడే మీడియాకు నిజాంబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సముచితస్థానం ఇవ్వకపోవడం విచారకరమన్నారు. డి పి ఆర్ ఓ ఆఫీస్ లో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు వెళ్తే మీడియా నాయకులను, అనుమతించపోవద్దంటూ ఆదేశించడం ప్రభుత్వ ఆఫీస్ లో జరుగుతున్న డొల్లతనాన్ని జిల్లా కలెక్టర్ బాధ్యత వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఒప్పుకున్నట్లేనా.?అక్రిడిటేషన్ కమిటీలో జరుగుతున్న అవినీతిలో డొల్ల తనం ఉన్నట్లేనా.? అనే పరిస్థితి ప్రభుత్వం ఒప్పుకుందని చెప్పకనే చెప్పినట్లేనా.? ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసే మీడియాను వ్యతిరేకించడం వెనుక మర్మమేంటో.? మంత్రులు కలెక్టర్లు కలవకుండా మీడియాను సంఘాల నాయకులను అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. నిజాంబాద్ జిల్లా కలెక్టర్ ను కలవడానికి ప్రజలకు స్వేచ్ఛ లేనట్లే. నిజాంబాద్ జిల్లా కలెక్టర్ సిసి మీడియాను కూడా నిషేధించాలనుకుంటే పప్పులో కాలేసినట్లే. ఎవరు తోడుకున్న గోతిలో వారే పడినట్లు, ఓటమిని ఒప్పుకున్నట్లు. తెలుగు మీడియాను అవమానించడంలో అంతర్యమేమిటన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని వారు కోరారు. ఈ విషయంపై చీఫ్ సెక్రెటరీ నిజాంబాద్ జిల్లా కలెక్టర్ స్పందించి కలెక్టర్ కార్యాలయ సిసి రాజకీయాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని లేకుంటే కలెక్టర్ పాలనపై ప్రజలకు విశ్వాసం లేకుండా పోతుందని జర్నలిస్టులు కోరుతున్నారు.

## పాక్షికంగా స్పందించిన

# అధికారులు

- పీర్జాదిగూడ మూడవ డివిజన్ హై టెన్షన్ వైర్ల కింద అక్రమ నిర్మాణాలు తూతూ మాత్రంగానే కూల్చివేత
- కమిషనర్ మీ హుకుం ఎక్కడ కింద స్థాయి మున్సిపల్ సిబ్బంది డబ్బులకు అమ్ముడుపోతూ కేవలం తూతూ మంత్రంగానే కూల్చివేతలా







ప్రజాప్రశ్న

ప్రజల ప్రాణాలతో

చెలగాటమా

**పీర్జాదిగూడ (ప్రశ్న న్యూస్)** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మూడవ డివిజన్ లో హై టెన్షన్ వైర్ల కింద అక్రమ నిర్మాణాలపై ప్రజా ప్రశ్న దినపత్రికలో "ప్రాణాలతో చెలగాటం" పట్టించుకోని అధికారులు అనే వార్తను ప్రచురించింది. ఈ వార్త కథనంకు స్పందించిన మున్సిపల్ యంత్రాంగం హై టెన్షన్ వైర్ల కింద గల నిర్మాణాలను తూతూ మంత్రంగా కూల్చివేసి మమ అనిపించేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ కి సంబంధించిన ఓ నాయకుడి బంధువు అంటూ అక్రమ నిర్మాణాలుజరుగుతున్నాయని ఆ టౌన్ ప్లానింగ్ అధికారులు జేబులు నింపుకోవడానికి సరిపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా హై టెన్షన్ వైర్ల కింద పక్కా షెటర్లు నిర్మిస్తుంటే తూతు మాత్రంగానే కూల్చివేయడం ఇది ఎంతవరకు సహజం అంటూ ఆగ్రహం చెందుతున్న స్థానిక ప్రజలు ఇప్పటికైన అధికారులు స్పందించి ఈ కమర్షియల్ నిర్మాణాలపై పూర్తిగా చర్యలు తీసుకోవాలంటూ కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588